# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 25 మార్చి, 2026 | పేజీలు : 08


### వెంకటాపూర్ అసైన్డ్ భూమిపై అసెంబ్లీలో గళమెత్తిన కూనంనేని



వివరాలు మెయిన్‌లో...

# క్షయ వ్యాధిని ముందుగా గుర్తిస్తే నయం చేయవచ్చు

### కలెక్టర దివాకర టిఎస్

**ప్రజాపక్షం/ములుగు:** క్షయ వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించినట్లయితే నయం చేయవచ్చునని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం క్షయ వ్యాధి..ముక్తు భారత్ రెండవ విడత ప్రారంభ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ముఖ్య అతిథిగా విచ్చేసి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ డిఎంహెచ్ఓ కార్యాలయం వరకు కొనసాగింది. అనంతరం సమావేశం డిఎంహెచ్ఓ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవును..టిబినీ మనం అందరం అంతం చేయవచ్చు అనే ఈ సంవత్సర..అనే నినాదంతో ములుగు జిల్లాలో ఎంపిక చేయబడిన గ్రామాలలో క్షయ వ్యాధి నిర్ధారణ, వ్యాధి అరికట్టే చర్యలు, వ్యాధి చికిత్స పట్ల విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో గ్రామాలలోని ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు సమాజంలోని ప్రతి ఒక్కరు తమ విధిగా ముందుకు వచ్చి క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో పాలుపంచుకున్నప్పుడే క్షయ రహిత జిల్లాగా ములుగు మారుతుందని తెలిపారు. అనంతరం జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు మాట్లాడుతూ టిబి వ్యాధి ఒక బ్యాక్టీరియా వలన వస్తుందని, టిబి వ్యాధిగ్రస్తుల నుండి వారు మాట్లాడినప్పుడు లేదా దగ్గినప్పుడు తుంపర్లు గాలి ద్వారా ఒకరి నుండి ఇంకొకరికి వ్యాప్తి చెందుతుందని అన్నారు. ఈ రోజు నుండి ముక్తు భారత్ కార్యక్రమ రెండవ విడత వంద రోజుల కార్యక్రమం ప్రారంభిస్తున్నామని, ఈ కార్యక్రమంలో 14 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి టిబి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని, ములుగు జిల్లాలో ఎంపిక చేయబడిన 20 గ్రామాలలో మొబైల్ ఎక్స్‌రే మిషన్ ద్వారా అందరికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని, దానితో పాటు అసంక్రమిక వ్యాధులైన మధుమేహం, రక్తపోటు, హిమోగ్లోబిన్ పరీక్షలు కూడా చేస్తామని, నిర్ధారణ అయినా రోగులకు వెంటనే టిబి చికిత్సను మొదలు పెడతామని, దీని ద్వారా టిబిని అరికట్టవచ్చునని వివరించారు. రెండు వారాల నుండి జ్వరం, దగ్గు, బరువు తగ్గడం ఇలాంటి వారికి గవర్నమెంట్ జనరల్ హాస్పటల్‌లో తెమడను సిబి నాట్ పరీక్షలు నిర్వహిస్తామని దీని ద్వారా వ్యాధి నిర్ధారణ అవుతుందని జిజిహెచ్ సూపరింటిండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఫర్ సర్వీసెస్ డాక్టర్ జగదీశ్వర్, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ నాగ అనీష్, మాస్ మీడియా అధికారి సంపత్, ప్రోగ్రామ్స్ డిపిహెచ్ఎం శకుంతల, మానిటరింగ్ సూపర్‌వైజర్ వెంకటరెడ్డి, సురేష్ బాబు, సూపర్‌వైజర్స్ నిర్మల మేరీ, దేవమ్మ, జిల్లా టిబి ప్రోగ్రాం సిబ్బంది రమేష్, రాజు, చందు, ఆరోగ్య కార్యకర్తలు ఉమా, భాస్కర్, రాజన్న, రవి, హరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



### ఆసరా పెన్షన్..అవసరమున్నవారికేనా?

# లేక అర్హతలేని 'ప్రబుద్ధుల కా?'

**ప్రజాపక్షం/నెక్కొండ:** పేదలు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు వంటి బలహీన వర్గాలకు అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఆసరా పెన్షన్ పథకం కొన్ని చోట్ల దాటి తప్పుతున్నదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. నిజంగా అవసరమైన వారికి చేరాల్సిన పెన్షన్, కొంత మంది అర్హత లేని వ్యక్తుల చేతుల్లోకి వెళ్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్ర కాలంలో ఆనాటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వృద్ధులకు నెలకు రూ.75 పెన్షన్ అందించగా, తర్వాత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం ఈ మొత్తాన్ని రూ.200లకు పెంచింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పథకానికి కొత్త పేరు ఆసరా పథకంగా విస్తరించి వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీతా కార్మికులు, బిడి కార్మికులు అంటూ తదితర వర్గాలకు ఏకంగా నెలకు రూ.2వేలు, వికలాంగులకు రూ.3వేల చొప్పున పెన్షన్ అందేలా చేశారు. అయితే గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కొంత మంది అర్హతలేని వ్యక్తులు తప్పుడు మార్గాల్లో పెన్షన్ పొందుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా వికలాంగుల పెన్షన్ల విషయంలో తప్పుడు సర్టిఫికేట్లు పొందుతూ ప్రభుత్వ నిధులను పొందుతున్న వారున్నారన్న చర్చలు వినిపిస్తున్నాయి. ఒకప్పుడు గ్రామాల్లో ఐదు నుండి పది మంది మాత్రమే వికలాంగులుగా నమోదు ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్య ఒక్కో గ్రామంలో ఇరవైకి పైగా పెరిగిందని స్థానికులు చెబుతున్నారు. ఇంకా కొందరు గ్రామాల్లో పెన్షన్ తీసుకుంటూనే పట్టణాలు, మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాల్లో బిక్షాటన చేస్తున్న ఘటనలు కూడా కనిపిస్తున్నాయని ప్రజలు అంటున్నారు. పెన్షన్



వస్తుంది కదా అని ప్రశ్నిస్తే మాకు రావడం లేదని చెప్పడం మరింత ఆశ్చర్యం కలిగిస్తోందని అంటున్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం సంబంధిత అధికారులు పోలీస్ సిబ్బంది పెన్షన్ లబ్ధిదారులపై సమగ్రంగా పరిశీలన చేయాలని ప్రజలు కోరుతున్నారు. నిజంగా అర్హులైన వారికి మాత్రమే పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని పెన్షన్ పొందుతున్న వారి వివరాలు గుర్తించి అవసరమైన వాటిని రద్దు చేయాలని సూచిస్తున్నారు. తద్వారా ప్రభుత్వంపై ఆర్థిక భారం కూడా తగ్గుతుందని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు నిజమైన అర్హులు పంపుతారని ప్రజల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం దుర్వినియోగం కాకుండా ఉండాలంటే గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. నిజమైన లబ్దిదారులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం త్వరితగతిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

### పేరుకే ఇందిరమ్మ మోడల్ ఇల్లు...

# లోపల అన్ని పెంకులే!

**ప్రజాపక్షం/కమలాపూర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి సంబంధించిన మంత్రులు ప్రతి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ మోడల్ ఇళ్ళ నిర్మాణం చేపట్టాలని ఆదేశాలు జారీ చేసి నిర్మాణాలు చేపడుతుంటే కమలాపూర్ మండల కేంద్రంలో మాత్రం అందుకు విరుద్ధంగా కనిపిస్తుంది అధికార, కాంట్రాక్టుల పనితీరు. పూర్తి వివరాలలోకి వెళితే.... కమలాపూర్ మండలం జిల్లాలో మంచి పేరు సంపాదించుకున్న మండలముగా ఉంటుంది. కానీ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇల్లు మోడల్ నిర్మాణంలో మాత్రం గృహ నిర్మాణ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో కాంట్రాక్టర్ కు అధికంగా లాభం పొందే విధంగా ఇల్లు నిర్మాణం జరుగుతున్నట్లుగా కళ్ళకు కట్టినట్లుగా కనిపిస్తుంది మోడల్ ఇల్లు నిర్మాణం. ఇల్లు నిర్మాణంలో స్లాబ్ వరకు ఇటుకలతో నిర్మించి స్లాబ్ వేసేటప్పుడు ఇనుప రేకు ప్లేట్లతో గాని, కట్టే చెక్కలతో కానీ సెంట్రింగ్ నిర్మాణం చేసి భవన నిర్మాణ అధికారుల నియమ, నిబంధనల ప్రకారంగా స్టీల్ నిర్మాణం చేసి





స్లాబ్ పోయాల్సిన ఇల్లు నిర్మాణాన్ని బెంగళూరు గుణతో స్లాబ్ వేశారు. ఎత్తు వంపులతో స్లాబ్ నిర్మాణాన్ని పూర్తి చేసి కాంట్రాక్టర్ చేతులు దులుపుకునే ప్రయత్నంలో నిర్మాణపు పనులు కొనసాగిస్తున్నారు. నిత్యం మండల పరిషత్ కార్యాలయానికి అధికారులు ఎంతో మంది వస్తుంటూరు తప్ప, నిర్మాణం పనులను పరిశీలించిన పాపాన పోలేదని గ్రామస్థులు అంటున్నారు. అధికారులు ఉన్నట్టా...?? లేనట్టా..?? మనకేందులే అనుకుంటున్నారా... రాజుల (ప్రజల) సొమ్ము రాళ్ళపాలా...?? అధికారులే ఇట్లా చేస్తే ఎలా..?? గ్రామాలలో ఇందిరర్మ లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకునేవారు అద్భుతంగా నిర్మాణాలు చేపడుతుంటే..?? ఇందిరమ్మ మోడల్ ఇల్లు మాత్రం కొద్ది రోజుల్లోనే కూలిపోయే పరిస్థితికి నిర్మాణం జరుగుతున్నట్లు కంటికి కనిపిస్తుంది. దీని పై వెంటనే ఉన్నతాధికారులు స్పందించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## కాటాపూర్ విద్యార్థినికి రాష్ట్ర స్థాయిలో స్వర్ణ పథకం

ప్రజాపక్షం/తాడ్వాయి: రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో జడ్పిహెచ్ఎస్ కాటాపూర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని గోగు నందు ప్రియ స్వర్ణ పథకాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా కాటాపూర్ సర్పంచ్ దిడ్డి మోహన్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాణాల సుధాకర్, ఉపాధ్యాయులు ప్రియకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. మారుమూల ప్రాంతంలో ఉన్న కాటాపూర్ పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టి స్వర్ణ పథకం సాధించడం చాలా గొప్ప అని పాఠశాల విద్యార్థి దశలోనే రాష్ట్ర స్థాయిలో స్వర్ణ పథకం సాధించడం పాఠశాలకు ఎంతో గర్వకారణమని సర్పంచ్ అన్నారు. కరాటే మాస్టర్ స్వామిని ప్రధానోపాధ్యాయులను సర్పంచ్ అభినందించారు. రాష్ట్ర స్థాయి లోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరచాలని ఇలాంటి పతకాలు ఎన్నో సాధించాలని సర్పంచ్ అన్నారు. మిగతా విద్యార్థులు కూడా జిల్లా, రాష్ట్ర స్థాయిలో మంచి మంచి పథకాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చమురు సంక్షోభం... క్యాష్ చేసుకుంటున్న పెట్రోల్ బంకులు

ప్రజాపక్షం/గూడూరు: పశ్చిమ ఆసియాలో ముద్దం తెలంగాణ రాష్ట్రంలోని మహబూబాబాద్ జిల్లాలో ఉన్న పెట్రోల్ బంకులకు సొమ్ము చేస్తుంది. చమురు సంక్షోభం పేరుతో బంకులలో సాధారణ పెట్రోల్ అమ్ముకుండా పవర్ పెట్రోల్ తో వినియోగదారుడి జేబుకు కన్నం వేస్తున్నారు.బంకు యాజమాన్యాలు మహబూబాబాద్ జిల్లాలో పెట్రోల్ కొరత సమస్య రోజు రోజుకు తీవ్రరూపం దాల్చుతోంది. ముఖ్యంగా హిందుస్థాన్ పెట్రోలియం (హెచ్ పి) కు చెందిన అనేక పెట్రోల్ బంకుల్లో సాధారణ పెట్రోల్ పూర్తిగా అందుబాటులో లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.బంకులు వద్దకు చేరుకున్న వారికి ..నో.. స్టాక్ ..బోర్డులు ఎదురవుతుండటంతో నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.ఇది మధ్యతరగతి రోజు వారీ ప్రయాణికులపై భారంగా మారింది.అని పలువురు వాహనదారులు తెలిపారు. ఈపరిస్థితిపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సరఫరాను సాధారణ స్థితికి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## హుస్సేన్ నాయక్‌ను పరామర్శించిన పెద్ది

ప్రజాపక్షం/గూడూరు: జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి జాటోత్ లచ్చానాయక్ ఇటీవలఅనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మంగళవారం ఆయన స్వగ్రామానికి వెళ్లి పరామర్శించడం జరిగింది, ఆయన మృతి కుటుంబానికి తీరనిలోటని ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్న పోలీసులు

ప్రజాపక్షం/రఘునాథపల్లి: ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మండల కేంద్రంలోని కాండ్ల వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌తో పాటు డ్రైవర్ అన్నం సంతోష్‌ను పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేష్ యాదవ్ తెలిపారు.

## ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకున్న సర్పంచ్ హరిప్రసాద్



ప్రజాపక్షం/నెక్కొండ: నెక్కొండ మండల కేంద్రంలో ప్రజలకు ఇచ్చిన మాటను సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ నిలబెట్టుకున్నారు. ప్రజాభిమానాన్ని మరింతగా గెలుచుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన సమయంలో బిసి కాలనీలో రహదారి నిర్మాణం చేపడతానని ఆయన హామీ ఇచ్చారు. ఈ హామీని కార్యరూపంలోకి తీసుకువచ్చే దిశగా కృషి చేసిన హరిప్రసాద్, స్థానిక ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి సహకారంతో సిసి రోడ్డు మంజూరు చేయించడంలో విజయవంతమయ్యారు. తాజాగా ఆ రహదారి పనులను పూర్తి చెయ్యడం జరిగింది. దీనితో స్థానిక ప్రజల్లో ఆనందాన్ని కలిగించింది. బిసి కాలనీలో దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ఈ సమస్య పరిష్కారం కావడంతో కాలనీ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని మరిచిపోకుండా అమలు చేయడం ద్వారా హరిప్రసాద్ నిజమైన ప్రజా ప్రతినిధిగా నిలిచారని స్థానిక నేతలు చల్ల రఘోత్తం రెడ్డి, నేతుల సారంగపాణి యాదవ్, తాళ్ళపల్లి భాస్కర్‌గౌడ్, పొట్లపల్లి వీరస్వామి, గరికపాటి కృష్ణారావు, సింగం ప్రశాంత్, రామారపు రాము, అరువుపల్లి కేదారి, కక్కర్ల నాగయ్య గౌడ్, కక్కర్ల యాకయ్య గౌడ్, పసునూటి ప్రభాకర్, మహమ్మద్ సర్వర్, చొప్పరి శ్రీకాంత్, తాటిమామూల వెంకటేశ్వర్లు తదితరులు కొనియాడారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పట్ల నిబద్ధతతో పనిచేస్తున్న సర్పంచ్ హరిప్రసాద్‌కు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలు కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నెక్కొండకు నియోజకవర్గ హక్కు

ప్రజాపక్షం/నెక్కొండ: తెలంగాణ రాష్ట్రంలో రాబోయే డీలిమిటేషన్ ప్రక్రియ నేపథ్యంలో అసెంబ్లీ స్థానాలు 119 నుండి 179కు, పార్లమెంట్ స్థానాలు 17 నుండి 26కు పెరగనున్నాయనే చర్చలు రాజకీయ వర్గాల్లో వేడి పెంచుతున్నాయి. 2027 మార్చిలోగా జనాభా లెక్కలు పూర్తి చేసి నివేదిక ఆధారంగా కొత్త నియోజకవర్గాల రూపకల్పన జరగనుండడంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రాంతీయ ఆశలు మరల మేల్కొంటున్నాయి. ఈ పరిణామాల్లో వరంగల్ జిల్లాలో అతి పెద్ద మండలంగా పేరుగాంచిన నెక్కొండ ఇప్పుడు చర్చల కేంద్రంగా మారింది. 39 గ్రామ పంచాయతీలతో విస్తరించి ఉన్న ఈ మండలం జనాభా, భౌగోళిక విస్తీర్ణం, సామాజిక, ఆర్థిక అవసరాల పరంగా స్వతంత్ర్య అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పడే అర్హత కలిగి ఉందని స్థానిక ప్రజలు బలంగా వాదిస్తున్నారు. ఇప్పటి వరకు అభివృద్ధి, పరిపాలనలో నెక్కొండకు తగిన ప్రాధాన్యం లభించలేదన్న భావన ప్రజల్లో బలపడుతోంది. పెద్ద మండలంగా ఉన్నప్పటికీ, పలు సమస్యలు పరిష్కారం కానీ పరిస్థితి ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు అవసరాన్ని మరింత స్పష్టంగా చూపుతోంది. ఈ నేపథ్యంలో నెక్కొండ నియోజకవర్గం అనే డిమాండ్ ఒక్కసారిగా ప్రజల మధ్య అలజడి రేపింది. గతంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన బిజెపి మాదిరిగా అన్ని వర్గాల ప్రజలు రాజకీయ పార్టీల నాయకులు, యువత, వ్యాపార వర్గాలు ఒకే వేదికపైకి వచ్చి సమన్వయ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించుకోవడం గమనార్హం. నెక్కొండ నియోజకవర్గం గొంతు ఇప్పుడు ప్రారంభమైందని నిర్ణయాల వరకు వినిపించేలా మారుతుందా? అన్నది రాబోయే రోజులు తీర్చనున్నాయి.

## కాశీ విశ్వేశ్వర అమ్మవారికి లక్ష గులాబీలతో పుష్పార్చన



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: వరంగల్ నగరంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయం ఆకారపు వారి గుడి స్టేషన్ రోడ్డు నందు వసంత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం అమ్మవారికి లక్ష గులాబీలతో పుష్పార్చన నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు లంకా శివకుమార్ ఆధ్వర్యంలో ఈ ఉత్సవం అత్యంత వైభవోపేతంగా కన్నుల పండగగా జరిగిందని అలాగే మహిళా భక్తులు లలితా పారాయణం చేశారు. అనంతరం అమ్మవారికి మంగళ నీరాజనాలు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకారపు హరీష్, స్వాతి దంపతులు, శార్వాణి, నాగలక్ష్మి, సుజాత, పద్మజ, సుధామని, విజయ, మల్లికార్జున్, సాగర్, సంతోష్, వేణుమాధవ్, తదితరులు పాల్గొన్నారు. ఆలయంలో ఈఓ పి కిషన్ రావు భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలువకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వం డిలిమిటేషన్ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి



ప్రజాపక్షం/నర్సంపేట : తెలంగాణ రాష్ట్రంలో 179 నియోజక వర్గాల పునర్ విభజనను స్వాగతిస్తున్నట్లు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ అన్నారు . మంగళవారం వాసుక్‌నాయక్ విలేకరులతో మాట్లాడుతూ నర్సంపేట నియోజక వర్గం గతంలో గుడూరు ,కొత్తగూడ ,దుగ్గొండి ,నల్లబెల్లి ,ఖానాపూర్ ,నర్సంపేట మండలాలతో కలిసి ఉండేదని గుర్తు చేశారు . కానీ కొంత మంది రాజకీయ నాయకులు వారి స్వార్థ బుద్ధి కోసం ఎస్టీ రిజర్వుడ్ కావాలసిన స్థానాన్ని 20 ఏండ్ల క్రితం జనరల్ స్థానంగా మార్చినారని చెప్పారు . లంబాడి గిరిజనులు అధికంగా 23 శాతం ఉన్న నర్సంపేట నియోజక వర్గం ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు . కేంద్ర ప్రభుత్వం నియోజక వర్గాల డిలిమేటేషన్ చేస్తున్న సందర్భంలో నర్సంపేటను ఎస్టీలకు కేటాయించాలని కోరారు . ఎస్టీలకు కేటాయించేంత లంబాడి గిరిజనులు ,ఉద్యోగులు ,మేధావులు నిరుద్యోగ యువకులు ,ప్రజాప్రతినిధులు ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న ఉద్యోగులందు ఐక్య పోరాటం సాగించాలన్నారు .

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

ప్రజాపక్ష/కమలాపూర్: కరీంనగర్ జిల్లా హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు కమలాపూర్ మండల కేంద్రంలోని నల్లకుంటలో పనిచేస్తున్నటువంటి వంద మంది ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ... ఎండ వేడిమి నుండి ఉపశమనం పొందుటకు మజ్జిగ ప్యాకెట్లు అందిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జయరాజు, తులసి లక్ష్మ ణమూర్తి పాల్గొన్నారు.

## టూరిజం అభివృద్ధిపై సమగ్ర నివేదికలు సమర్పించాలి

ప్రజాపక్షం/ములుగు: ములుగు జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరిచేందుకు చేపడుతున్న కార్యక్రమాలపై సంబంధిత శాఖలు సమగ్ర నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, జిల్లా పర్యాటక అభివృద్ధి మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టూరిజం మాస్టర్ ప్లాన్‌లో భాగంగా జిల్లాలోని అన్ని చారిత్రక దేవాలయాలను, పురావస్తు కట్టడాలను, ప్రకృతి అందాలకు కొలువైన ఏటూరునాగారం, తాడ్వాయి, ప్రపంచా ప్రఖ్యాతి గాంచిన రామప్ప ఆలయం, మేడారం, గోదావరి నది తీరం, జల విహారాలు, తదితర ప్రాంతంలో పర్యాటక మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, టూరిజం మాస్టర్ ప్లాన్ కన్సల్టెంట్, ప్రొఫెసర్ పాండు రంగారావు, కాకతీయ హెరిటేజ్ ట్రస్టు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నవజాత శిశువులకు స్థానికంగా మెరుగైన వైద్య సేవలను అందించాలి

ప్రజాపక్షం/ములుగు: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశువులకు స్థానికంగా మెరుగైన వైద్య సేవల నుండి ఇతర ఆసుపత్రులకు తరలించకుండా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అన్ని వార్డులను సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలు, శుభ్రతను పరిశీలించారు. ఆసుపత్రిలో కొనసాగుతున్న నిర్మాణ, అభివృద్ధి పనులను పరిశీలించి, వాటిని త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. నవజాత శిశువులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఫర్ సర్వీసెస్ డాక్టర్ జగదీశ్వర్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ఘనంగా హీరో రామ్‌చరణ్ జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: గ్లోబర్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలను వరంగల్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పెట్రోల్ బంక్ హనుమాన్ జంక్షన్ వద్ద వేసవి కావడంతో మజ్జిగ పంపిణీ చేపట్టారు. వరంగల్ జిల్లా అధ్యక్షులు బొక్క నిరంజన్ టౌన్ అధ్యక్షులు కస్తూర్తి శివలు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాయి ధరమ్ తేజ్ రాష్ట్ర అధ్యక్షుడు నాంపల్లి రవీందర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు బొల్లం అనిల్, కత్తెరశాల విజయ్, గోపి, పాల్గొన్నారు.

## లక్ష కనకాంబర పూల అలంకరణలో భద్రకాళి అమ్మవారు

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: శ్రీ భద్రకాళి దేవస్థానంలో వసంత నవరాత్ర మహోత్సవాలు ఆరవ రోజుకు చేరుకున్నాయి. ఆరవ రోజు కార్యక్రమాలలో మంగళవారం ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపబడిన పిమ్మట కల్పోక్త ప్రకారం వసంత నవరాత్ర ఉత్సవాల సందర్భంగా జరుపాల్సిన విశేష జపహోమార్చనాభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష కనకాంబర పూలతో లక్ష పుష్పార్చన జరిపి అమ్మవారికి నివేదనలు సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ జరిపారు. మంగళవారం లక్ష పుష్పార్చన కార్యక్రమానికి పాలకుర్తి శ్రీనివాస్ గౌడ్ కృష్ణవేణి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు గాదె శ్రవణ కుమార్ రెడ్డి, గాండ్ల స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పాస్ పుస్తకాలకు దరఖాస్తు నేటితో ముగింపు

ప్రజాపక్షం/కమలాపూర్: కమలాపూర్ మండలంలోని రైతులు, కొత్తగా వచ్చిన పట్టాదారు పాస్ పుస్తకాలకు దరఖాస్తు నేటితో ముగుస్తుందని మండల వ్యవసాయ అధికారి బి. వేణు రైతులకు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 28, 2026 సంవత్సరం వరకు పట్టా పొందిన రైతులు దరఖాస్తు చేసుకోవడానికి 25 మార్చి 2026 ఒకే రోజు అవకాశం ఉందని, కావున రైతులు క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణాధికారిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాలి

ప్రజాపక్షం/నర్సింహులపేట: డ్రగ్స్ మత్తులో జీవితాలు తారుమారు అవుతాయని దాడులు,నేరాలు అధికమవుతాయని స్థానిక ఎస్సై మాలోతు సురేష్ చెప్పారు. మంగళవారం మండలంలోని కౌసల్యదేవిపల్లి గ్రామంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి అధ్యర్యంలో డ్రగ్స్ నిర్మూలన,సైబర్ క్రైం, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ వినియోగం వల్ల శరీరంలో శక్తి తగ్గి భవిష్యత్‌ను కోల్పోతారని, డ్రగ్స్‌కు అలవాటు పడినవారి సమాచారం అందిస్తే వారికి కౌన్సిలింగ్ ఇచ్చి మార్పునకు కృషి చేస్తామన్నారు.అలాగే ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రమాదాల బారి నుండి బయటపడవచ్చని ప్రయాణ సమయంలో హెల్మెంట్ తప్పక ధరించాలని, సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు.సరైన ధృవ పత్రాలు ఉంటేనే రోడ్డుపై వాహానాలు నడపాలన్నారు. రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణిస్తే అతని కుటుంబం రోడ్డున పడుతుందని జాగ్రత్తలు పాటిస్తు గమ్య స్థానాలకు చేరుకోవాలని ఎస్సై తెలిపారు. అనంతరం సైబర్ క్రైం పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.

# కొడకండ్ల అంగడి వేలం ద్వారా సమకూరిన రూ.2,49,200 ఆదాయం

ప్రజాపక్షం/కొడకండ్ల:మండల కేంద్రంలోని అంగడి వేలం సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం జీపీ కార్యాలయంలో ఎంపీడీవో శేషాద్రి సూరి ఆధ్వర్యంలో ప్రశాంతంగా ముగిసింది. దీనికి ప్రభుత్వం రూ. 2,44,200 లను నిర్ణయించగా రూ. 2,49,200 లను వేలం పాట ద్వారా ఎండీ షమీమ్ క్రైవసం చేసుకున్నట్లు వారు తెలిపారు. గతంలో కంటే రూ. 18వేలు ఎక్కువగా జీపీకి ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. అంగడిలో కనీస సౌకర్యాలను మెరుగుపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శి ఉడుత ఆంజనేయులు, వార్డు సభ్యులు వంశీ, అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న దూరవిద్య డిగ్రీ పీజీ దరఖాస్తులు

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : కాకతీయ విశ్వవిద్యాలయంలో దూరవిద్య ద్వారా డిగ్రీ , పిజి , డిప్లొమా, ఓరియంటేషన్, సర్టిఫికెట్ కోర్సులలో అడ్మిషన్లు పొందాలనుకునే వారికి నేటితో(మార్చి 25)గడువు ముగుస్తుందని ఎస్ఎస్ డిగ్రీ కళాశాల దూరవిద్య అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ కొక్కొండ శ్రీకాంత్ తెలిపారు. మరిన్ని వివరాలకు 9963591463 నంబరు లో సంప్రదించాలని తెలిపారు.

# జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీలకు సాన్ మారియా విద్యార్థులు ఎంపిక

ప్రజాపక్షం/జనగామ: ఈ నెల 27 నుండి 29 వరకు ఉత్తరప్రదేశ్‌లో జరిగే 38వ జాతీయ నెట్ బాల్ పోటీలకు సాన్‌మారియా విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన గోలి ప్రసన్న, గిరిమల్లె సమృద్ధి, వల్లల రిత్విక ఎంపికయ్యారని వీరు జూనియర్ నెట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నారని అన్నారు. కోచ్ రవి, నెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామస్వామి, వెంకటేశ్వర్లు, మేరి నీరజ, ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ శిబు చక్రవర్తి, మేనేజర్ మధు, చీఫ్ కోఆర్డినేటర్ రోషన్ తదితరులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# నరేందర్ రెడ్డి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు, స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్, అత్యంత అప్త మిత్రుడైన చింతకుంట్ల నరేందర్ రెడ్డి మరణ వార్త తనను తీవ్రంగా కలచివేసిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నిన్న సాయంత్రం ఆసుపత్రికి వెళ్లి నరేందర్ రెడ్డిని కలిసి అయన ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నానని, కాని తెల్లవారేసరికే ఇంతటి విషాద కర వార్తను విని నమ్మలేకపోతున్నానని అన్నారు. గత 30ఏళ్ల నా రాజకీయ జీవితంలో అన్నివేళలా నా వెంటే ఉంటూ నాకు అండగా నిలిచిన చిరకాల మిత్రున్ని కోల్పోవడం అత్యంత బాధాకరమని ఇది వ్యక్తిగతంగా నాకు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. నరేందర్ రెడ్డి మరణ వార్తను జీర్ణించుకోలేకపోతున్నానని బాధతప్త హృదయంతో తెలిపారు. నరేందర్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# ఉపాధి హామీ పథకం అమలులో వరంగల్‌కు అన్యాయం



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించాల్సిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్) అమలులో జరుగుతున్న లోపాలపై లోక్‌సభలో ప్రశ్నించారు.ఈ పథకం కింద 125 రోజుల వరకు ఉపాధి కల్పించే అవకాశం ఉన్నప్పటికీ, వరంగల్ జిల్లాలో ఆ లక్ష్యం సాధనలో తీవ్ర వైఫల్యం ఉన్నదని ఎంపీ పేర్కొన్నారు. 202324 సంవత్సరంలో 100 రోజులకు పైగా ఉపాధి పొందిన కుటుంబాలు కేవలం 42 మాత్రమే ఉండగా, 202425లో అది మరింత తగ్గి 29 కుటుంబాలకు పరిమితమైందని వెల్లడించారు. ఈ సంఖ్యలు రాష్ట్రం,దేశ సగటుతో పోలిస్తే చాలా తక్కువగా ఉన్నాయని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలో నీటి సంరక్షణ, ఫార్మ్ పాండ్స్, చెక్‌డ్యామ్‌లు, సాగునీటి, భూగర్భ జలాల పునరుద్ధరణకు సంబంధించిన పనులు చేపట్టినప్పటికీ— గత రెండేళ్లలో 5,348 పనులు పూర్తయ్యి రూ.65 కోట్లకు పైగా వ్యయం జరిగినప్పటికీ— గ్రామీణ కుటుంబాలకు సరిపడ ఉపాధి కల్పించడంలో అసలు లక్ష్యం నెరవేరలేదని ఎంపీ పేర్కొన్నారు.2025లో తీసుకొచ్చిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ) చట్టం కింద 125 రోజుల ఉపాధి హామీ అమలు ఇంకా ప్రారంభం కాలేదని ఎంపీ తెలిపారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ హామీని అమలు చేయాలని, తెలంగాణలో పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని డాక్టర్ కడియం కావ్య గారు డిమాండ్ చేశారు.దీంతో వరంగల్ జిల్లాలోని గ్రామీణ కుటుంబాలకు అదనపు పనిదినాలు, సమయానికి వేతనాలు లభించి జీవనోపాధి మెరుగుపడుతుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.

# విజయ కేతనం మోగించిన చర్లపల్లి ఆణిముత్యాలు

ప్రజాపక్షం/నడికూడ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత నెల ఫిబ్రవరి 22వ తేదీన 5వ తరగతి ప్రవేశ పరీక్ష కోసం గురుకుల్ సెట్ ను నిర్వహించారు.గురుకుల సెట్ ఫలితాలను రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ విడుదల చేయగా హనుమకొండ జిల్లా నడికూడ మండలం చర్లపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల నుండి16 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాయగా 15 మంది అర్హత సాధించి మండలంలోనే అగ్రగామిగా చర్లపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల నిలిచిందని పాఠశాల హెచ్ఎం అచ్చ సుదర్శన్ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బండి రేణుక శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ చర్లపల్లి గ్రామ విద్యార్థుల చదువు,కృషి,పట్టుదలకు ఉపాధ్యాయుల పనితీరుకు ఈ ఫలితాలు నిదర్శనం అని,ఈసారి కూడా గురుకుల సెట్‌లో ఈ హవా కొనసాగిందని అర్హత సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తున్నానని తెలిపారు. తనుశ్రీ,




అశ్లేష, అంజలి, మాధురి, శ్రీజ, రిషిత, సహస్ర, పూర్ణిమ, గౌతమ్ అకిరానందన్, వరుణ్ కుమార్, హర్షిత్, అభినవ్, జోసెఫ్, గణేష్, విద్యార్థులకు, ఉపాధ్యాయులు, ప్రజలు, పలువురు అభినందించారు.

# 26న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు పిలుపు

ప్రజాపక్షం/కేయూ క్యాంపస్: పిడిఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్త బంద్ పిలుపును విజయవంతం చేయాలని మంగళవారం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026–27 వార్షిక సంవత్సర బడ్జెట్ ప్రవేశపెట్టిన విషయం మనందరికీ తెలిసిందే దీనిలో విద్యారంగానికి చాలా తక్కువ శాతం నిధులు కేటాయించడం జరిగిందని, విద్యార్థి సంఘాలు,ఉపాధ్యాయ సంఘాలు, బుద్ధ జీవులు ప్రజాస్వామిక వాదులు బడ్జెట్ లో విద్యకు కనీసం 20 శాతం నిధులు అయినా కేటాయించాలని తమ అభిప్రాయాలు తెలియజేసినప్పటికీ వాటిని పరిగణలోకి తీసుకోకుండా 8 శాతం నిధులు మాత్రమే కేటాయించడం విద్యారంగాన్ని పూర్తిగా గాలికి వదిలేయడమే. ముఖ్యంగా పెండింగ్ లో ఉన్న 8500 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విషయం మాట్లాడకుండా బకాయిలను పూర్తిగా విడుదల చేయకపోవడం ద్వారా మళ్లీ విద్యార్థుల్లో ఆందోళన మొదలైందన్నారు. ప్రైవేట్ కళాశాలలో



డిగ్రీ,ఫార్మసీ,ఇంజనీరింగ్,పీజీ చదువుతున్న విద్యార్థులకు రియంబర్స్మెంట్ గత నాలుగు సంవత్సరాలుగా రాకపోవడం వలన విద్యా సంవత్సరం పూర్తయిన విద్యార్థులు తమ యొక్క సర్టిఫికెట్లు యాజమాన్యాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. మొత్తం ఫీజు చెల్లిస్తేనే మీ సర్టిఫికెట్లు ఇస్తామని చెప్పున్నా కనీసం ప్రభుత్వాలు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం సరైనది కాదని, మార్చి 26న విద్యాసంస్థల రాష్ట్ర కమిటీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బందుకు పిలుపునివ్వడం జరిగిందని, ఈ బంద్ ను విద్యార్థులు బుద్ధిజీవులు ప్రజాస్వామ్యవాదులు అందరు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు మోహన్, మహేష్ యూనివర్సిటీ నాయకులు రాంబాబు, వెంకటేష్ , అశోక్,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డుగుట్ట శ్రీ అయోధ్య రామాలయం వద్ద శరవేగంగా జరుగుతున్న పనులు

ప్రజాపక్షం/రఘునాథపల్లి: మండల కేంద్రంలోని దొడ్డుగుట్ట వద్ద గల శ్రీ అయోధ్య రామాలయం వద్ద ప్రతి ఏటా నిర్వహించినట్టుగానే ఈ నెల 27న జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు ఆలయ ధర్మకర్తలైన పాశం నిరంజన్, పాశం దయాకర్, పాశం రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ బొల్లం ఉమారాణి రాజీవ్‌ల సహకారంతో శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడానికి దేవాలయం వద్ద పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. కావున శ్రీ సీతారాముల కళ్యాణానికి గ్రామస్థులు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ సీతారామచంద్రస్వామి కృపకు పాత్రులై స్వామి వారి ఆశీస్సులు పొందాలని ఆలయ ధర్మకర్తలు కోరుతున్నారు. నేడు గ్రామ పంచాయితి కార్యాలయం వద్ద ఆలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు స్థానిక సర్పంచ్ బొల్లం ఉమారాణిరాజీవ్‌ల చేతుల మీదుగా శ్రీ సీతారాముల కళ్యాణ ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు తెలియజేశారు.

# హుస్సేన్ నాయక్‌ను పరామర్శించిన మందకృష్ణ మాదిగ

ప్రజాపక్షం/గూడూరు: జాతీయ ఎస్టి కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ ను ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మంగళవారం పరామర్శించారు. ఇటీవల ఆయన తండ్రి లచ్చానాయక్ అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆయన స్వగ్రామమైన మచ్చర్ల గ్రామానికి వచ్చి ఆయనను కలుసుకొని తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు ఉన్నారు.

# ఆశ కార్యకర్తల భిక్షాటన

ప్రజాపక్షం/నర్సింహులపేట: నర్సింహులపేట,దంతాలపల్లి మండలాల ఆశ కార్యకర్తలు తమ సమస్యలు పరిష్కరించాలని మంగళవారం వినూత్నంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుండి చౌరస్తా వరకు ప్లకార్డులు పట్టుకుని పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తు, వీధుల్లో తిరుగుతూ భిక్షాటన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరి ఇల్లు తిరుగుతూ వారి ఆరోగ్య సమస్యలు అడిగితెలుసుకుంటూ చేదోడువాదోడుగా ఉంటున్న తమను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో కుటుంబాలు గడవక సరైన సమయానికి జీతాలు రాక అప్పులపాలు అవుతున్నామని కంట తడి పెట్టారు. తమకు కనీస వేతనం 18వేలు చెల్లించాలని, సీనియర్ ఆశాలను ఏఎన్ఎంలుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రతతో పాటు 50లక్షల భీమా సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పీఎఫ్, ఈఎస్ఐ కూడా కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నర్సింహులపేట,దంతాలపల్లి మండలాల అధ్యక్షులు గంధసిరి జ్యోతి, లింగమల్ల సైదమ్మలు, గణిత, వెంకటలక్ష్మి, సునిత, ప్రజా సంఘాల లీడర్లు గునిగంటి మోహన్, మందుల యాకుబ్, ఎండి ఉస్మాన్,యాదగిరి పాల్గొన్నారు.

# సోమన్న ఆలయ హుండీ ఆదాయం రూ.15,32,767

ప్రజాపక్షం/పాలకుర్తి: శ్రీసోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.15,32,767 సమకూరినట్లు ఈవో లక్ష్మి ప్రసన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హుండీ ఆదాయాన్ని మంగళవారం ఆలయ కళ్యాణ మండపంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ భువనగిరి ఇన్స్‌పెక్టర్ నిఖిల్ పర్యేక్షణలో లెక్కించారు. హుండీ లెక్కింపులో గ్రామ సర్పంచ్ కమ్మగాని విజయ, సూపరింటెండెంట్ వెంకటయ్య, ప్రధాన అర్చకుడు లక్ష్మన్న, డీఈఆర్ శర్మ, అనిల్‌కుమార్, ఆలయ సిబ్బంది, బ్యాంక్ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: ప్రతి ఇంటికి మరుగుదొడ్డితోపాటు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని లేదంటే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు నిలిపివేయబడతాయని సర్పంచ్ ఎల్ల వెంకటయ్య అన్నారు. మండలంలోని రఘునాథపల్లి గ్రామంలో గ్రామ పంచాయితీ నందు గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామ పంచాయితీ పరిధిలో మహిళలు, గ్రామసభ కార్యక్రమంలో గ్రామాన్ని ఆదర్శంగా చేయాలని, ప్రజల సమస్యలను పరిష్కరించాలని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయితీ కార్యదర్శి, గ్రామ సిబ్బంది, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపై అవగాహన అవసరం




**ప్రజాపక్షం / జనగామ :** క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన అవసరమని జనగామ జిల్లా వైద్య అధికారి మల్లికార్జున్‌రావు అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా మంగళవారం జనగామలోని నెహ్రూ పార్కు నుండి బస్టాండ్ చౌరస్తా వరకు అవగాహన ర్యాలీ నిర్వయించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మల్లికార్జున్‌రావు మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలనలో ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. ప్రారంభ దశలోనే దీనిని గుర్తించి, పూర్తి చికిత్స పొంది నయం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత నిర్ధారణ చికిత్స సేవలను ప్రజలు వినియోగంచుకోవానల సూచించారు. క్షయ వ్యాధి పట్ల అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ ర్యాలీలో టిబి పోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అశోక్‌కుమార్, డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ శ్యామ్‌కుమార్, డాక్టర్ కమల్‌హాస్సన్, డెమో ప్రభాకర్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# పేద డ్వాక్రా గ్రూప్ మహిళకు కలెక్టర్ న్యాయం చేయాలి : మోకు కనకారెడ్డి




**ప్రజాపక్షం/జనగామ:** మహిళా శక్తి పథకంలో భాగంగా కలెక్టరేట్ ముందు టీ స్టాల్ పెట్టుకొని జీవనం సాగిస్తున్న దళిత డ్వాక్రా మహిళ పట్ల కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ వేధింపులు ఆపి న్యాయం చేయాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి కోరారు. సిపిఎం జిల్లా కమిటి సమావేశం మంగళవారం పార్టీ కార్యాలయంలో రాపర్తి రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మోకు కనకారెడ్డి మాట్లాడుతూ టీ స్టాల్, మిల్క్ పార్లర్ నిర్వాహకులపై వేధింపులు సరియైంది కాదన్నారు. జిల్లాలో ఏ సమస్యలు లేనట్లుగా టీ స్టాల్ నిర్వాహకులపై పెత్తనం చేయడం ఎంత వరకు సరియైందని ప్రశ్నించారు. మహిళలు వ్యాపార వాణిజ్య రంగాల్లో రాణించాలని ప్రభుత్వం రుణాలు మంజూరు చేస్తుందని ఆ విషయాన్ని మరిచిపోవద్దు అన్నారు. డిఆర్‌డిఎ మంజూరు చేసిన రుణంలో కలెక్టర్ బంగ్లాకు దూరంగా ఓ మూలన షటర్లు వేసుకున్న వారిని ఇబ్బందులు పెట్టడం ఎంత వరకు సరియైందని ప్రశ్నించారు. పేదల సమస్యను పరిష్కరించకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి ఆహల్య, సాంబరాజు యాదగిరి, బొట్ల శేఖర్, సింగారపు రమేష్, జిల్లా కమిటి సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, ఎండి అజారుద్దీన్, పొత్కనూరి ఉపేందర్, బోడ నరేందర్, ఎండిఇ షబానాబేగం, బెల్లంకొండ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండను క్షయరహిత జిల్లాగా మారుద్దాం



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** హనుమకొండ జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి పిలుపునిచ్చారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని నిర్వహించగా జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. హై రిస్క్ ఉన్న గ్రామాలలో స్క్రీనింగ్ పరీక్షల నిర్వహించాలని అన్నారు. వంద శాతం స్క్రీనింగ్ పరీక్షలు జరగాలన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ కీలకపాత్రను పోషించాలన్నారు. వచ్చే ఏడాది ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం నాటికి హనుమకొండ జిల్లాను టీబీ ముక్త్ జిల్లాగా చేసేందుకు ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని, అందుకు కృషి చేయాలని కోరారు. టిబి వ్యాధి లక్షణాల బారిన పడి నిర్ధారణ అయిన వారు ఆరు నెలలపాటు సరైన మందులు, పౌష్టిక ఆహారం తీసుకున్నట్లయితే వ్యాధి నుంచి కోలుకోవచ్చని అన్నారు. అందరూ ఆలోచించి కలిసి పనిచేస్తే టీబీ నివారించవచ్చునని పేర్కొన్నారు. జిల్లాలో టీబీ నియంత్రణకు కృషి చేస్తామని అధికారులు, ప్రజలతో జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. టీబీ చాంపియన్ లు, టీబీ నియంత్రణ లో కృషిచేసిన సిబ్బందికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ మాట్లాడు తూ టీబీ లక్షణాలు ఉన్నవారు తప్పనిసరిగా డాక్టర్ల వద్ద పరీక్ష చేయించుకుని నిర్ధారణ అయితే చికిత్స తీసుకోవాలని, చికిత్స కాలంలో మంచి పోషకాహారం తీసుకోవాలని అన్నారు.టీబీ ముక్త్ భారత్ అభియాన్ రెండవ దశ కార్యక్రమంలో 100 రోజుల క్యాంపెయిన్ ను ఈ సందర్భంగా ప్రారంభించారు.

# న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తా




**ప్రజాపక్షం/హనుమకొండ :** సమాజంలో గౌరవ ప్రదమైన వృత్తిలో కొనసాగుతున్న న్యాయవాదుల రక్షణ, సంక్షేమం కోసం కృషిచేస్తానని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన సీనియర్ న్యాయవాది ముద్దసాని సహోదర్ రెడ్డి అన్నారు. హోరా హోరీగా జరిగిన తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి గెలిచిన ఏకైక నాయకుడు ముద్దసాని సహోదర్ రెడ్డి కి హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాలతో, పోటోలు బహుకరించి మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సహోదర్ రెడ్డి మాట్లాడుతూ 45 సంవత్సరాల నా న్యాయవాద వృత్తిలో ఎన్నో పదవులను అనుభవించి న్యాయవాదుల హక్కుల కోసం పోరాడానని, న్యాయవాదుల సంక్షేమం, రక్షణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి న్యాయవాదుల సంక్షేమ నిధిని పెంచుతానని, జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ కోసం కృషి చేస్తానని, 41 సి ఆర్ పి సి వల్ల న్యాయవాదులతో పాటు సామాన్య ప్రజలకు చాలా నష్టం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వంలోని ఎమ్మెల్యే, మంత్రులతో చర్చించి 41 సి ఆర్ పి సి ఎత్తివేసేందుకు కృషి చేస్తానని, కొత్తగా న్యాయవాద వృత్తిలోకి వచ్చే వారు వృత్తిలో నిలదొక్కుకునేందుకు శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. నరేందర్, నాగేంద్ర, కళకోట్ల నిర్మల జ్యోతి, రత్న మంజుల, సుశీల, స్వప్న, వనజ, పద్మావతి, టి సి సుజాత, జన్ను పద్మ, రజని, భాగ్య, రమాదేవి, అనిత, జన్ను ప్రభాకర్, సన్నీ, నారాయణ రావు, రాహుల్, లోకేష్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు

# అవగాహనతోనే క్షయ నిర్మూలన సాధ్యం

**ప్రజాపక్షం/వరంగల్:** క్షయవ్యాధిపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించి క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా "ఎస్..! వి కెన్ ఎండ్ డిబి" అనే థీమ్‌తో జిల్లాలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా క్షయ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంచుతూ, సమగ్రంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక కార్పొరేటర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. సికేఎం కాలేజ్ జంక్షన్ నుంచి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దేశాయిపేట వరకు ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, క్షయ ఆదేశించారు. క్షయ రోగులకు సమయానికి మందులు, అవసరమైన సేవలు అందించాలని వైద్య సిబ్బందికి ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్లు కావేటి కవిత, రాజు సురేష్, జోషి, బస్వరాజ్ కుమారస్వామి, డాక్టర్ బి. సాంబశివరావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, డాక్టర్ అరుణ్ జోషి, డాక్టర్ విజయకుమార్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ భరత్ కుమార్, క్షయ నియంత్రణ సిబ్బంది, జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ సురేందర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, మేధా నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లను రద్దు చేసేంతవరకూ పోరాటం



**ప్రజాపక్షం/పరకాల :** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మికులకు నష్టం చేసే విధంగా తీసుకొచ్చాను లేబర్ కోడ్లను తక్షణమే ఈ పార్లమెంటు సమావేశాలలో రద్దు చేయాలని అంతవరకు కార్మికులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా కోశాధికారి బొట్ల చక్రపాణి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.
మంగళవారం పరకాల లోని అంబేద్కర్ సెంటర్ వద్ద సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చక్రపాణి పాల్గొని మాట్లాడుతూ.... ఒకపక్క ధరల పెరుగుదల నిరుద్యోగ దారిద్ర్యం నివారించకుండా కార్మికులకు కష్టజీవుల పుట్టిన కొట్టే చర్యలు చేపడుతున్న మోడీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు .
ఈ కార్యక్రమంలో అమల సంఘం జిల్లా అధ్యక్షులు బొచ్చు ఆదాం నాయకులు బొచ్చు సాంబయ్య దౌడు మొగిలి రాజమౌళి అశోక్ రవి రఘు ప్రసాద్ సంపత్ కుమార్ మైనర్ సాంబయ్య స్వామి గడ్డం సాంబయ్య.

# శిశువు తల్లి గర్భంలో ఉండగానే సమస్యల గుర్తింపుతో ప్రాణ రక్షణ

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ వంటి జిల్లాల్లో హై రిస్క్ గర్భధారణలు, అకాల ప్రసవాల సందర్భాల్లోనూ సమయానుకూలంగా ప్రత్యేక వైద్యం అందకపోవడం వల్ల తల్లి, శిశువుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్ కు చెందిన సీనియర్ వైద్య నిపుణులు తెలిపారు. మంగళవారం వరంగల్ హంటర్ రోడ్ లోని మెడికల్ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైదరాబాద్ మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్ కు చెందిన సీనియర్ నీయోనేటాలజిస్ట్ డాక్టర్ రవీందర్ రెడ్డి పరిగె, పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ మధుమోహన్ మాట్లాడుతూ అకాలంగా జన్మించిన శిశువుల జీవన శాతం వారి దీర్ఘకాలిక అభివృద్ధి ఆధునిక వైద్య సదుపాయాలతో సమయానుకూల నిర్ణయాలు, అనుభవజ్ఞులైన వైద్యులు విభాగాల మధ్య సమన్వయంపై ఆధారపడి ఉంటాయని వైద్యులు తెలిపారు. 2324 వారాల్లో జన్మించిన అత్యంత అకాల శిశువులకు ఆధునిక శ్వాస సహాయం, ఇన్ఫెక్షన్ నియంత్రణ, పోషకాహార నిర్వహణ, నిరంతర పర్యవేక్షణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. హైదరాబాద్లోని మెడికవర్ ఉమెన్ , చైల్డ్ హాస్పిటల్లో అత్యాధునిక ఎన్ఐసీయూ (ఎన్ఐసీయూ) సదుపాయాలు, 24 గంటల నీయోనేటాలజీ సేవలు, పీడియాట్రిక్ సర్జరీ మద్దతు, ప్రత్యేకంగా శిక్షణ పొందిన నర్సింగ్ సిబ్బంది అందుబాటులో ఉన్నాయని తెలిపారు.సాక్ష్యాధారిత చికిత్సా విధానాలు, కఠినమైన ఇన్ఫెక్షన్ నియంత్రణ చర్యల ద్వారా అకాల శిశువుల్లో మెరుగైన చికిత్సా ఫలితాలు సాధిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వరలక్ష్మి , డాక్టర్ అశ్విత పాల్గొన్నారు.

# శరవేగంగా కొనసాగుతున్న ఏర్పాట్లు



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్లాటినం జూబ్లీ వేడుకలు ఈనెల 29న జరుగనున్నవి. ఏడు దశాబ్దాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సంఘం కమిటీ సభ్యులు సంఘం అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు అధ్యక్షతన మంగళవారం పాలిటెక్నిక్ కళాశాలలో సమావేశమై సమీక్షించారు. కార్యక్రమం కోసం కళాశాలలో చేపడుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మేకల అక్షయ్ కుమార్, ఆనంద్ కుమార్, సతీష్ రెడ్డి, టీఎన్ స్వామి, ప్రకాష్, సుధాకర్ రావు, నరేందర్ రెడ్డి, ధర్మ శ్రీనివాస్ రెడ్డి, జయశ్రీ, మహేందర్, సురేందర్, కుమార్, రాజ్ కుమార్, శశి, పూర్ణచందర్, సురేందర్ రెడ్డి, వివేక్ వర్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పాండురంగారావు పాల్గొన్నారు.

# బచ్చన్నపేట సంతల వేలం ఖరారు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** బచ్చన్నపేట మండల కేంద్రంలోని పశువుల అంగడి వేలం రూ.5.67 లక్షలకు దక్కించుకున్నారు. మండల కేంద్రంలోని ప్రతి ఆదివారం నిర్వహించే పశువుల, గొర్రెలు, మేకల అంగడిని దక్కించుకునేందుకు పలువురు ఔత్సాహికులు పోటీ పడ్డారు. బచ్చన్నపేట గ్రామ పంచాయితి కార్యాలయంలో మంగళవారం ఎంపీవో శ్రీధర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ అల్వాల నర్సింగరావు, పంచాయితి కార్యదర్శి అనిల్‌రాజ్ ఆద్వర్యంలో వేలం నిర్వహించారు. వేలంలో పశువుల అంగడి మంచాల వినయ్ రూ.5.67 లక్షలకు, తైబజారును రూ.3.81 లక్షలకు దాచిపల్లి మల్లేశం, పశువుల అంగడిలో డక్క రూ.52వేలకు ఎండీ అజీం దక్కించుకున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఎంఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంలో భాగంగా జఫర్‌గడ్ గ్రామంలో పాలకుర్తి రాజయ్య మిల్లు నుండి ఆలియాబాద్ కుంట కట్ట వరకు మట్టి రోడ్డు నిర్మాణ పనులను ఉప సర్పంచ్ కొత్వాల్ కుమార్ మంగళవారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భాగ్యలక్ష్మి రాజ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శివరాజు, ఎల్ల స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, హరిశంకర్ పాల్గొన్నారు.

# దేవాదాయశాఖ కమిషనర్ కు వినతి పత్రం అందజేత



**ప్రజాపక్షం / గజ్వేల్:**గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని లక్డారం శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ దేవాదాయ శాఖ కమిషనర్ హన్మంత రావుకు రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ వినతిపత్రం అందజేశారు. మంగళవారం జరిగిన ధర్మవాణి కార్యక్రమంలో భాగంగా వారు అసంపూర్తిగా ఉన్న ఆలయ అంశాన్ని కమిషనర్ దృష్టికి తెచ్చారు. అలాగే ప్రతి సంవత్సరం స్వామివారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా పంచ లోహ విగ్రహాలు ఇప్పించాలని అభ్యర్థించారు. ఆయన వెంట సర్పంచ్ శిల్ప నరసింహులు, వార్డు మెంబర్లు దేవి నర్సింలు, గట్టు చంద్రం, లావణ్య, బిక్షపతి, నాయకులు సంతోష్ గుప్త, రాచకొండ శ్రీనాథ్ తదితరులు ఉన్నారు.

# పంచాయితీ కార్యదర్శుల ఫోరం క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/మెదక్ :** తెలంగాణ ఉద్యోగుల సంఘం మెదక్ జిల్లా పంచాయితీ కార్యదర్శుల ఫోరం 2026 క్యాలెండర్ ను డిపిఒ కార్యాలయంలో జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు జంగం నగేష్ కుమార్,ప్రదాన కార్యదర్శి కుంచేం సంతోష్, రాష్ర నాయకులు గద్ద రాజు, సహాయ కార్యదర్శి రాజం ప్రసాద్, భాను కుమార్,మహేశ్వరి,నవనిత తదితరులు పాల్గోన్నారు.

# దళితులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

**ప్రజాపక్షం/పాపన్నపేట:**రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చినటువంటి సంక్షేమ పథకాలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లారం సుమన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలలో ఇచ్చిన మేనిఫెస్టోను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఇంద్ర పార్క్ వద్ద మహాధర్నా చేపడుతున్నామన్నారు. తోలు పరిశ్రమల శాఖకు 10 లక్షల కోట్ల రూపాయల కేటాయించి, ఆ పరిశ్రమలో ఉపాధికి మాదిగ యువతను నియమించాలన్నారు. ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణంలో ఆర్థిక సాయం అందించి ఇసుక, సిమెంట్ ఫ్రీగా ఇవ్వాలన్నారు. అంబేద్కర్ అభయాసం క్రింద 12 లక్షల ఆర్థిక సాయం తక్షణమే అందించాలన్నారు. అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరల భూమి ఇవ్వాలన్నారు.

# తెలంగాణ సాహిత్యానికి దక్కిన గౌరవం..

## నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం

**ప్రజాపక్షం/సిద్దిపేట:**ప్రఖ్యాత కవి,రచయిత తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు నందిని సిద్ధారెడ్డికి కేంద్ర సాహిత్య పురస్కారం అభించడం అంటే తెలంగాణ సాహిత్యానికి దక్కిన గౌరవం అని మంజీరా రచయితల సంఘం ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.కేంద్ర సాహిత్య పురస్కారం అభించిన తర్వాత మొట్టమొదట తన పురిటి గడ్డ అయిన సిద్దిపేటకు మంగళవారం వచ్చారు.ఈ సంధర్భంగా పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో మంజీర రచయితల సంఘం అధ్యక్షులు కె.రంగాచారి,ప్రధబూన కార్యదర్శి సిద్దెంకి యాదగిరి,మరసం ప్రతినిధులు కె.అంజయ్య, పప్పుల రాజిరెడ్డి, తోట అశోక్, నందిని భగవాన్ రెడ్డి,అలాజ్‌పూర్ శ్రీనివాస్, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు పొన్నాల బాలయ్య,ప్రధాన కార్యదర్శి గంభీరావుపేట యాదగిరి, ఎడ్ల వెంకట్రామ్‌రెడ్డి,మద్దుల బుచ్చిరాం రెడ్డి,భిక్షపతి,యాదగిరి,సుధాకర్,శివయ్య,తదితరులుసిద్దారెడ్డిని ఆత్మీయంగా కలిసి సత్కరించారు.ఈ సంధర్భంగ వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా బందారం గ్రామానికి చెందిన నందిని సిద్ధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు దక్కడం సిద్దిపేట జిల్లా కవులకు గర్వకారణమని అన్నారు. తెలంగాణ భాషను యాసను తన రచనల్లో ఎత్తి పట్టి భాషకు సాహిత్య సొబగులు అద్దాడని అన్నారు. మంజీర రచయితల సంఘం స్థాపనతో ఉమ్మిడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఎంతో మంది కొత్త రచయితలకు ప్రేరణ ఇచ్చి సాహిత్య రంగంలోకి తీసుకొచ్చారని అ న్నారు. 1996 నుండే తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి మంజీర రచయితల సంఘం పక్షాన మద్దతు ప్రకటించి ఉ ద్యమం లో సిద్దారెడ్డి కీక పాత్ర నిర్వహించదని తెలిపారు. నా గేటి సాల్లో నా తెలంగాణ..నా తెలంగాణ అనే గొప్ప పాటను మరి కొన్ని పాటలను ఉద్యమానికి అందించిన ఘనత సిద్దారెడ్డిది అని మరసం ప్రతినిధులు అన్నారు.ఆయన కవిత్వానికి కేంద్ర సాహిత్య పురస్కారం లభించడం గొప్ప విషయమని అన్నారు.ఈ సంధర్భంగా మరసం ప్రతినిధులు నందిని సిద్దారెడ్డిని ఆత్మీయంగా సత్కరించారు.

# క్షయ వ్యాధి రహిత మెదక్ జిల్లా లక్ష్యం : కలెక్టర్

## జిల్లాలో క్షయ నిర్మూలనకు విస్తృత చర్యలు

## ఎమ్మెల్యే రోహిత్ రావు



**ప్రజాపక్షం/మెదక్ :** క్షయ వ్యాధి (టిబి) రహిత మెదక్ జి ల్లా లక్ష్యంగా జిల్లాలో క్షయ నిర్మూతనకు విస్తృత స్థా యిలో చర్యలు చేపట్టాలని అధికారులకు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన "టిబి ముక్త్ భారత్ అభియాన్ 2.0" కార్యక్రమం జిల్లా స్థాయిలో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, కలెక్టర్ ప్రతిమా సింగ్, మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ లతో కలిసి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ క్షయ వ్యాధి నియంత్రణలో ముందస్తు గుర్తింపు, స్క్రీనింగ్, ప్రజల్లో అవగాహన కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా అధిక జనాభా గల ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలని, లక్షణాలు ఉన్న వారిని వెంటనే గుర్తించి నాట్, మైక్రోస్కోపీ, ఎక్స్‌రే పరీక్షల ద్వారా నిర్ధారణ చేయాలని అధికారులకు సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి, గుర్తించిన రోగులకు తక్షణ చికిత్స అందించాలని ఆదేశించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్,డిసిఎచ్ శివ దయాల్ మాట్లాడుతూ జిల్లాలో అధిక ప్రమాదం ఉన్న 99 గ్రామాలను గుర్తించగా, ఇప్పటివరకు 389 టిబి కేసులు నమోదు అయ్యాయి. ఈ గ్రామాల్లో ఇంటింటి సర్వే, ఎక్స్‌రే, స్పుటమ్, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టిబి రోగులకు నిక్షయ్ పోషణ అభియాన్ కింద నెలకు వెయ్యి రూపాయల ఆర్దిక సాయం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి 14 సంవత్సరాల పైబడిన వారికి పరీక్షలు నిర్వహించి, లక్షణాలు ఉన్న వారికి వెంటనే చికిత్స అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ముందస్తు గుర్తింపు, వ్యక్తిగత పరిశుభ్రత, బిసిజి టీకా, దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, రాత్రిపూట చెమటలు వంటి లక్షణాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సరితా దేవి, కౌన్సిలర్ హరిత నర్సింగరావు, హరి ప్రసాద్, వైద్య అధికారులు, ఐఎంఏ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కామారెడ్డి బిసి డిక్లరేషన్‌ను అమలుచేయాలి




**ప్రజాపక్షం/శివ్వంపేట :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన కామారెడ్డి బిసి డిక్లరేషన్‌ను వెంటనే అమలుచేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణా గౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణలు డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో వారు మాట్లాడుతూ బిసి సామాజిక వర్గానికి 42శాతం రిజర్వేషన్ అమలుచేసి తీరుతామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీచే హామీ ఇప్పించారని, ప్రభుత్వం వచ్చి రెండేళ్లయినా ఇప్పటివరకు అమలుకాకపోవడం బిసిలను నయవంచనకు గురిచేయడమేనని అన్నారు. బిసిల ఓట్లు దండుకోవడం కోసమే కాంగ్రెస్ ఆడిన డ్రామా అని అర్థమవుతుందన్నారు. ఎన్నికలకు ముందు ఒక మాట, గెలిచిన తరువాత మరోమాట మార్చడం బిసి సమాజాన్ని అవమానించడమేనని అన్నారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఖచ్చితంగా ఇచ్చిన హామీ ప్రకారం బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని, లేనిపక్షంలో బిసి సమాజం అందరం కలసి కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. బిసిలకు ఈ బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు చేయలేదని, బిసిలంటే అంత చులకనా అని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజల పక్షాన సమస్యలపై పోరాడుతుంటే వారిపై కొందరు అధికార కాంగ్రెస్ నాయకులు కేసులు పెట్టించడం ఎంతవరకు సమంజసమని, అధికారం శాశ్వతం కాదని హెచ్చరించారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మెజారిటి స్థానాలు కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, బిసి సెల్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్‌లు రాజిపేట వెంకటేశ్వర్, బేగరి నర్సయ్య, మాజీ సర్పంచ్‌లు నరేందర్, సోము అశోక్, శ్రీనివాస్‌గౌడ్, కోఆప్షన్ సభ్యులు లాయక్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, నువ్వుల దశరథ, గ్రామకమిటి అధ్యక్షులు లక్ష్మినర్సయ్య, కుంట లక్ష్మణ్, రాంచదర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## -సిపిఐ నాయకుల డిమాండ్



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** గజ్వేల్ నియోజకవర్గం పరిధిలోని శిగిరి పల్లి గ్రామంలో ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన నీరుడు జాహంగీర్ బాబు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, అతని మృతికి కారకులైన అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ మాజీ సభ్యులు బట్టు దయానందారెడ్డి డిమాండ్ జేశారు. మంగళవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ట్రాన్సకో అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా ప్రతి సంవత్సరం నియోజక వర్గంలో ఎదోఒక చోట విద్యుత్ ప్రమాదాలు జరిగి అమాయక దినసరి కూలీలు మృతి చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్‌కో అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా మృతి చెందిన కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, అమాయకుల మృతికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ జేశారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ నుండి బిమా చెక్కు అందజేత

**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట్ మండలం నస్కల్ గ్రామానికి చెందిన రామిండ్ల యాదగిరి అనారోగ్యంతో మరణించడం జరిగింది. అందుకు గాను నామిని అయినా భార్య రేణుక మండల హెడ్ కానిస్టేబుల్ శ్రీ పరశురామ్ గౌడ్, స్థానిక గ్రామ సర్పంచ్ శ్రీ నాతి అంజమ్మ లక్ష్మా గౌడ్ చేతుల మీదుగా 6,00,000 లక్షల రూపాయల చెక్కు అందజేయడం జరిగింది. రామిండ్ల యాదగిరి ప్రీమియం 60,000/ ప్రీమియం కట్టిన నాలుగు నెలలకి మరణించడం జరిగింది.వారి కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా 6,00,000/ బీమా మొత్తాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమ లో డీజీఎం శ్రీ నరేందర్, బ్రాంచ్ మేనేజర్ నాగరాజు, ఎగ్జిక్యూటివ్స్ రవీందర్, వెంకటేష్, రజనీకాంత్, రాకేష్, డెవలప్మెంట్ ఆఫీసర్స్ దేవి, యాదగిరి, మురళి, యాదగిరి, సేల్స్ ఆఫీసర్స్ అజయ్, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వరస్వామి ఆశీస్సులు గ్రామస్థులపై ఉండాలి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శ్రీవెంకటేశ్వరస్వామి ఆశీస్సులు కరుణా కటాక్షాలు ఎల్లప్పుడు పిల్లుట్ల గ్రామ ప్రజలపై ఉండాలని తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ రథసారథి పిల్లుట్ల బొమ్మిడాల శంకర్ కాంగ్రెస్ సీనియర్ నాయులు హంసాన్‌పల్లి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం శ్రీతిరుమలతిరుపతి వెంకటేవ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లుట్ల గ్రామ ప్రజలు పాడి పంటలతో సస్యశ్యామలంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పిల్లి లలితమధు, బొమ్మిడాల మహేష్, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వం ఆసుపత్రిలో కార్పొరేట్ వైద్యం అందిస్తున్నాం వైద్యాధికారి

**ప్రజాపక్షం/రేగోడు:**ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామని వైద్యాధికారి వికాస్ శ్వేత అన్నారు ప్రజా పాలన సందర్భంగా మంగళవారం రేగోడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేక వైద్య శిబిరంను తాసిల్దార్ దత్తారెడ్డి ఎంపీడీవో సీతారావమ్మ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పర్వీన్ సుల్తానా ప్రారంభించారు చిన్న పిల్లలు కంటి స్త్రీలకు సంబంధించిన దంత వైద్యం కీళ్లకు సంబంధించిన ప్రత్యేక వైద్యులు రోగులకు వైద్యం చేసి మందులను అందజేశారు ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు విగ్నేష్ మౌనిక ప్రసాద్ తిరుమలేష్ హర్షిత మాధవి లత తదితరులు ఉన్నారు.

## చైనా బార్డర్‌లో బిఆర్ఎస్ జెండా ఎగరవేసిన యువకుడు

**ప్రజాపక్షం/రేగోడు :**తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వం రావాలని బైకు యాత్రగా వెళ్లి చైన చైనా బార్డర్ లో బిఆర్ ఎస్ జెండా ఎగరవేశారు ఢిల్లీ హిమాచల్ ప్రదేశ్ చైనా యువకుడు చైనా బార్డర్ వరకు వెళ్లి బిఆర్ ఎస్ జెండా ఆవిష్కరించారు మెదక్ జిల్లా రేగోడ్ కు చెందిన రాచోటి నిఖల్ తెలిపారు ఈ సందర్భ పోమవారం ప్రజాపక్షం తో మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కేసిర్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు ఆంజనేయస్వామి మందిరంలో ప్రత్యేక పూజలు చేశానని అన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

**ప్రజాపక్షం/రేగోడు:**చలో అసెంబ్లీ ముట్టిడికి పిలుపుని వ్వడంతో మంగళవారం రేగోడ్ మండల బిఆర్ ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో పోలీసులు అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో రాజ్ కమల్ రఘునాథ్ నెహ్రూ తదితరులు ఉన్నారు.

## చాకరిమెట్ల హుండి ఆదాయం రూ. 7లక్షల66వేల770

**ప్రజాపక్షం/శివ్వంపేట:** శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్ల పంచాయతీ పరిధిలో ని చాకరిమెట్ల శ్రీసహకార ఆంజనేయస్వామి దేవాలయ హుండిని మంగళవారం దేవాదాయశాఖ ఆధ్వర్యంలో హుండిని లెక్కించారు. ఆరు నెలల 14 రోజుల హుండిని లెక్కించగా రూ. 7లక్షల66వేల770 ఆదాయం వచ్చిందని, దేవాదాయశాఖ ఇన్సిపెక్టర్ రంగారావు, దేవాలయ ఫౌండర్ ఛైర్మన్ ఆంజనేయశర్మ, ఈఓ సార శ్రీనివాస్‌లు తెలిపారు.

# తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశాలు

**ప్రజాపక్షం/మెదక్ :** వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని మెదక్ జిల్లాలో తాగునీటి ఎద్దడి నివారణకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో సమావేశ హాల్లో మిషన్ భగీరథ, ఇంట్రా గ్రిడ్, గ్రిడ్, ఇరిగేషన్, ఫారెస్ట్, ఆర్డబ్ల్యూఎస్ గ్రామపంచాయతీ, గ్రౌండ్ వాటర్, మున్సిపల్ కమిషనర్స్, వివిధ శాఖల అధికారులతో వేసవికాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లాలో గ్రామాలలో ప్రజలకు త్రాగునీటి సమస్యను తలెత్తకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ ద్వారా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేసవలో జిల్లాలో 917 హ్యాబిటేషన్లలో నివసిస్తున్న 1,76,170 కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీటి సరఫరా జరిగెలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఉన్న 1485 త్రాగునీటి సరఫరా అంశం అత్యంత కీలకమైనదని, క్షేత్రస్థాయిలో ప్రతి రోజూ పకడ్బందిగా పర్యవేక్షణ జరగాలని సూచించారు. మౌలిక సదుపాయాలు, బోర్ వెల్స్ మరమ్మతులు, ట్యాంకుల క్లీనింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలన్నారు. ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తిన వెంటనే యుద్ధప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట చేతిపంపులు, బోరు మోటార్లు, పైపైన్ మరమ్మతులు సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. అవసరమైతే గ్రామ పంచాయతీ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేపట్టాలని సూచించారు. మిషన్ భగీరథ ద్వారా నిర్ణీత పరిమాణంలో నీరు సరఫరా అవుతోందో లేదో మండల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు నిర్ధారించుకోవాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ ఈ వేసవిలో ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి సమస్య తలెత్తకుండా నిబద్ధతతో పని చేయాలని సూచించారు. జిల్లా స్థాయి అధికారులు మారుమూల గ్రామాలను సందర్శించి వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని మిషన్ భగీరథ ఆర్డబ్ల్యూఎస్, మున్సిపల్ కమిషనర్ సమిష్టిగా పని చేయాలన్నారు. జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో వన్య ప్రాణులకు దప్పిక తీర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఎఫ్ఓ జోజి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరావు, మిషన్ భగీరథ ఇంట్రా గ్రిడ్ ఈఈ సంపత్ కుమార్, గ్రిడ్ నాగాభూషణం, సంబంధిత మున్సిపల్ కమిషనర్స్, గ్రౌండ్ వాటర్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం

### నిరుపేదల కుటుంబాల పాలిట వరం

### మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

**ప్రజాపక్షం/పాపన్నపేట:**కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మండల పరిధిలోని పొడ్చన్‌పల్లి గ్రామంలో 48 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మంజీరా గార్డెన్ లో47 మంది కి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, సీఎంఆర్ఎఫ్ 49 మందికి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ, గ్రామాల్లో పూరి గుడిసెలు ఉండకుండా చూడడమే లక్ష్యమన్నారు. పేదలకు, అర్హులందరికీ గౌరవప్రదంగా బ్రతకడానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలతో పేదల జీవితాల్లో చిరునవ్వులు చూడాలన్నారు. విడుదలవారీగా ఎన్ని ఇండ్లు మంజూరు చేయడానికి అయినా సిద్ధమన్నారు. బిల్లులు సకాలంలో అందుతున్నాయి అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు ఒక 118 కోట్లు లబ్ధిదారుల ఖాతాలో జమ చేశామన్నారు. ఏప్రిల్ మాసంలో మరిన్ని ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు చేస్తామని తెలిపారు. కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు నిరుపేదల పాలిట వరమని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన



**ఈ పథకం ద్వారా ఆర్థిక స్తోమత లేకుండా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేద కుటుంబాల ఆడపిల్లలకు** పెండ్లి సహాయ నిమిత్తం ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ ప్రేమ్, డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్, స్థానిక సర్పంచ్ పావని నరేందర్ గౌడ్, సర్పంచులు శ్రీధర్, సిద్ధిరాం రెడ్డి, మాజీ కోఆప్షన్ గౌస్, నాయకులు ఆకుల శ్రీనివాస్, కలీం, సద్దాం, ప్రవీణ్, వివిధ గ్రామాల నాయకులు లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.

# బ్యాంకు ఆర్థిక స్థితిని మరింత బలోపేతం చేయడానికి సమన్వయంతో పనిచేయాలి

### కలెక్టర్ పి.ప్రావీణ్య

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :**ఉమ్మడి మెదక్ జిల్లా సహకార కేంద్ర భ్యాంకు ఆద్వర్యంలో బ్యాంకుల లావాదేవీలు ,ఆర్థిక పరిస్థితిపై మంగళవారం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కార్యాలయములో పర్సన్ ఇన్‌చార్జీ చైర్పర్సన్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య బ్యాంకు అదికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బ్యాంకు ప్రస్తుత ఆర్థిక స్థితిగతులు ,ఆదాయం ,ఖర్చుల సమతుల్యత, ఋణాల మంజూరు వసూళ్ల పురోగతి వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకు ఆర్థిక స్థితిని మరింత బలోపేతం చేయడానికి సమన్వయంతో పనిచేయాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఋణా వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి వసూళ్లను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే రైతులకు ఖాతాదారులకు సులభమైన ,నాణ్యమైన బ్యాంకింగ్ సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ఉమ్మడి మెదక్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకుఆద్వర్యంలో పాలక వర్గం సభ్యులతో మహాజన సభ 2026 27బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డిసిసిబి ఇన్‌చార్జీ చైర్‌పర్సన్ / జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య హాజరై అద్యక్షత వహించారు. ఈ సమావే



శంలో 202526 ఆర్థిక సంవత్సరానికి సంబందించిన బడ్జెట్ ఖర్చుల వివరాలను సమీక్షించి ఉమ్మడి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు 2026–27 ఆర్థిక సంవత్సరానికి రూ. 75,24,60.000 బడ్జెట్ అంచనాను సిద్ధం చేసింది. ఈ ఆర్థిక సంవత్సరానికి అంచనా బడ్జెట్‌ను పాలకవర్గం ఆమోదించింది. బ్యాంకు ప్రస్తుత ఆర్థిక స్థితిగతులు ,ఆదాయ ఖర్చుల సమతుల్యత ,డిపాజిట్ల వృద్ధి ,ఋణాల మంజూరు ,లోన్ రికవరీలు, వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా పిఎసిఎస్ సంఘాల ద్వారా ఋణాల వసూళ్లు దీర్ఘకాలిక ,లాంగ్ స్టాండింగ్ ఋణాల రీకవరిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అలాగే 28–02–2026 నాటికి పరిపాలన నివేదిక ఆర్థిక పట్టిలను సమీక్షించి మహాజన సభకు సమర్పించారు. సభ అజెండాలో గత సమావేశాల తీర్మాణాల దృవీకరణ, వాటిపై తీసుకున్న చర్యల సమీక్ష తాజా పరిపాలన నివేదిక ఆమోదం వంటి అంశాలను చేర్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వల్పకాలిక దీర్ఘకాలిక ఋణాల అందించడంలో పురోగతి ఉన్నప్పటికి పెండింగ్ ఋణాల రీకవరీపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు. రైతులకు విస్తృతంగా ఋణాలు అందించడమే కాకుండా వ్యవసాయ యంత్రీకరణను ప్రోత్సహిచడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తిని పెంచాలని సూచించారు. వ్యవసాయ ఋణాల వ్యవసాయేతర ఋణాలు ,రూరల్ హౌసింగ్ ,రైతు నెస్తం పథకాల్లో ఇచ్చిన ఋణాల వసూళ్లను వేగవంత చేయాలని అదికారులను ఆదేశించారు. బ్యాంకు ఆర్థిక స్థిరత్వం కోసం ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అదే విదంగా రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రమాద భీమా పరిమితిని రూ. 1 లక్ష నుండి రూ. 2లక్షలకు పెంచేందుకు పాలకవర్గం ఆమోదం తెలిపినట్లు తెలిపారు. అదే విధంగా గూగుల్ పే ,పోన్‌పే, పిటీఎం యూపిఐ సేవలు ఖాతాదారులకు అందుబాటులో ఉన్నాయని గ్రామీణ ,పట్టణ ప్రాంతాల్లో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తున్నామని ఆర్థికంగా బ్యాంకు గణనీయమైన పురగతి సాధించినట్లు సమావేశంలో కార్యవర్గ సభ్యులకు ఉమ్మడి మెదక్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సీఈఓ సురేష్ వివరించారు. 202526 ఆర్థిక సంవత్సరంలో డిపాజిట్లు సుమారు. ఋణాల పంపిణి లభాల్లో కూడా పెరుగుదల నమోదైనట్లు తెలిపారు.

## డబ్బులు ఇవ్వనందుకే తమపై దాడిచేసి తల పగల కొట్టారు

**ప్రజాపక్షం / గజ్వేల్:**వర్గల్ మండల కేంద్రం లో బిఆర్ఎస్ నేతలు డబ్బుల కోసం గత రెండు నెలలుగా వేధిస్తుండగా, ఇవ్వకపోవడంతో పోలీస్ స్టేషన్ సమీపంలోనే తమపై దాడి చేసినట్లు కాంట్రాక్టర్ డాక్టర్ యాదగిరి తెలిపారు. మంగళవారం గౌరారంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు పొంది తాను మట్టిని సరఫరా చేస్తుండగా, ప్రతి టిప్పర్ కు కమిషన్ ఇవ్వాలని నాలుగు సార్లు వాటిని నిలిపి డబ్బుల కోసం వారు ఇబ్బందులకు గురి చేసినట్లు చెప్పారు. ఆ నేతల బాధ భరించలేక తాను గౌరారం పోలీస్ స్టేషన్ కు మిత్రుడు పొన్నాల నర్సారెడ్డితో కలిసి వెళ్ళగా, అక్కడ కాపు కాసిన కొందరు బిఆర్ఎస్ నేతలు అతని తల పగలగొట్టగా, పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. అయితే మట్టి సరఫరాను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ, యువకులు, ప్రజలను రెచ్చగొడుతున్నట్లు స్పష్టం చేశారు. వారి బాధ భరించలేక అనుమతి పత్రాలను అందజేస్తూ వారిపై గౌరారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బిఆర్ఎస్ నేతలు తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి పేరును తెరపైకి తెస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా బిఆర్ఎస్ నేతల ప్రోద్బలంతో గొడవ చోటుచేసుకోగా, పోలీసులు నాగరాజుపై దాడి చేశారని ఆరోపించడం అబద్ధమని నిలదీశారు. అలాగే తాను నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే పోలీసులు, రెవెన్యూ, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేసుకోవచ్చని, అంతేగాని తమ వాహనాలను నిలిపే అధికారం వారికి ఎక్కడిదని వివరించారు.

## అక్రమ లేఅవుట్లను అడ్డుకోవాలి



**ప్రజాపక్షం/మనోహరాబాద్:**మండల కేంద్రమైన మనోహరాబాద్ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 725లో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ లేఅవుట్లు ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ రోడ్లను ప్లాట్ లకు సంబంధించిన రోడ్లగా చిత్రీకరించి ప్లాట్లు విక్రయించడానికి ప్రయత్నిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని మంగళవారం గ్రామస్తులంతా కలిసి తహసిల్దార్ ఆంజనేయులుకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఇందుకుగాను తహసిల్దార్ సానుకూలంగా స్పందించి అనుమతులు లేకుండా లేఅవుట్లను ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని రియల్ ఎస్టేట్ వ్యాపారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ర్యకల్ నిర్మల కుమార్ గౌడ్, శ్రీశైలం యాదవ్, మాజీ వార్డు సభ్యులు బండారి బాలేష్, బండి నరేందర్ గౌడ్, ప్రవీణ్ యాదవ్, నాగరాజు యాదవ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వార్డ్ మెంబర్లకు రెండవ రోజు శిక్షణా తరగతులు

**ప్రజాపక్షం/నిజాంపేట్:**మండల కేంద్రం లోని వైశ్య భవనంలో నూతనంగా ఎన్నుకోబడిన వార్డు మెంబర్లకు శిక్షణ తరగతులను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం జరిగింది. నిజాంపేట, నందిగామ. నందగోకుల్, చల్మెడ, నగరం, నస్కల్, రాంపూర్, జడ్చెరువు, గ్రామాల వార్డ్ మెంబర్లకు ఎంపీడీవో రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజిరెడ్డి మాట్లాడుతూ రెండవ రోజు శిక్షణలో భాగంగా ప్లాస్టిక్కు అంతమొందించాలని ఉద్దేశంతో స్టీలు ప్లేట్లతో స్టీల్ వస్తువులతో వార్డు సభ్యులకు ఆహారం నీరు సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా గ్రామాలలో ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా ప్లాస్టిక్ నిర్మూలన చేయాలన్న ఉద్దేశంతో ఈ శిక్షణలో భాగంగా అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమములో ఎంపీ ఓ ఇన్చార్జి వెంకట నరసింహా రెడ్డి, గ్రామ కార్యదర్శి హరిప్ హుసేన్, నర్సింలు, ఆయా గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## వెంకట్రావు పేటలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం



ప్రజాపక్షం/అల్లాదుర్గం: ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన సందర్భంగా అల్లాదుర్గం మండలం వెంకట్రావుపేట్ గ్రామంలో ముక్త్ భారత్ ప్రజాపాలన ఆరోగ్య ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించారు. గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంధ్య మాట్లాడుతూ, క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఏసుమని, సూపర్వైజర్ నర్సమ్మ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ ఆదాలత్‌కు న్యాయవాదుల సహకారం అవసరం



ప్రజాపక్షం/సంగారెడ్డి: జాతీయ లోక్ ఆదాలత్ విజయవంతం చేయడానికి న్యాయవాదులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ,జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మేన్ జి .భవాని చంద్ర పిలుపు నిచ్చారు. జాతీయ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 28 న నిర్వహించనున్న జాతీయ లోక్ ఆదాలత్ సందర్భంగా మంగళవారం సంగారెడ్డికోర్టు ప్రాంగణంలో న్యాయవాదులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవాని చంద్ర మాట్లాడుతూ రాజీ చేయదగిన పోలీసు కేసులు ,భార్యభర్తల మధ్య చిన్నచిన్న వివాదాలు ,ఎక్సైజ్ కేసులు ,బ్యాంక్ కేసులు, తదితర కేసులను లోక్ ఆదాలత్ ద్వారా సులభంగా పరిష్కరించుకోవచ్చన్నారు. చిన్న చిన్న వివాదాల కారణంగా కోర్టుల చుట్టూ తిరుగుతూ విలువైన సమయాన్ని వృధా చేసుకోవడం కంటే ఇరువర్గాల పరస్పర రాజీతో సమస్యలను పరిష్కరించుకొని సామరస్యంగా జీవించాలని సూచించారు. అదే విధంగా న్యాయవాదులు తమ వంతు సహకారం అందించి లోక్ ఆదాలత్‌ను విజయవంతం చేయడంతో పాటు కక్షిదారులకు తగిన నష్టపరిహారం లభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాన సీనియర్ సివిల్ జడ్జీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జీ కార్యదర్శి డివి ఆర్ తేజోకార్తిక్ భార్‌అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మహేష్, సీనియర్ ,జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## వంతెన నిర్మాణం వెంటనే చేపట్టండి

ప్రజాపక్షం/హుస్నాబాద్ : హుస్నాబాద్ మండల పరిధిలోని కూచనపెల్లి గ్రామం నుండి మాలపల్లెకు వెళ్లు దారి మధ్యలో గల వాగు పై వంతెన నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తు మంగళవారం నాడు బ్రిడ్జి వద్ద రైతుల తో కలిసి బిఆర్ ఎస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ ఎస్ పార్టీ అధికారప్రతినిధి ఐలేని మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని కూచనపెల్లి నుండి మాలపల్లెకు , అలాగే కూచనపెల్లి నుండి అంకుస్‌గండి వాగులపై బ్రిడ్జిలు నిర్మాణం వెంటనే చేపట్టి రెండు గ్రామాల ప్రజలకు ఇబ్బందులను నివారించాలని ఆయన హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ చోరవచూపాలని కొరారు. వర్షకాలంలో ఎల్లమ్మ చెరువు క్రింద ఉన్న రైతుల వ్యవసాయ పనులకు పోవాలంటే తీవ్ర ఆబ్బందులకు పుతున్నారని అన్నారు. గత 30 ఏళ్లుగా చిన్న వర్షం పడితే రెండు గ్రామాల రైతులు వ్యవసాయ పనుల చేసుకోలేని పరిస్థితి ఉందన్నారు. మాలపల్లె నుండి కూచనపల్లి వరకు తారురోడ్డు వేసి కేవలం వాగు వద్ద వదిలి పెట్టినందున మంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బ్రిడ్జినిర్మాణం చేపట్టి ప్రజలు ఇబ్బందులను తీర్చాలని మల్లికార్జున్‌రెడ్డి మంత్రి కోరారు. ప్రతి సారి ఎన్నికల సందర్భంగా నాయకులు బ్రిడ్జి నిర్మాణం కోసం హామీలు ఇస్తు ఎన్నికల ఆనంతరం మరిచిపోతున్నరని బ్రిడ్జి నిర్మాణం పనులు నేటికి ఆచరణకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు గ్రామాల రైతులు ప్రజలు పడుతున్న కష్టాలను దృష్టిలో పెట్టుకుని వెంటనే నిధులు మంజూరు చేసి వంతెన నిర్మాణం చేసి ఇబ్బందులను తీర్చాలని కొరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు సుద్దాల చంద్రయ్య, గాల్‌రెడ్డి, మేకల వికాస్, యాస శ్రీనివాస్, తిరుపతి నర్సయ్య, బండి రాజు, చంద్రయ్యతో పాటు గ్రామస్తులు పాల్గోన్నారుపాల్గొన్నారు.

## వర్షాదారిత పథకంలో రైతులకు ఆధునిక సాయం



ప్రజాపక్షం/సంగారెడ్డి : వర్షాదారిత పథకంతో రైతులు సమగ్ర వ్యవసాయ పద్ధతులు అవలంబించి అధిక దిగుబడులు ,ఆదాయం సాధించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. గుమ్మడిదల మండలం నల్లవెల్లి గ్రామంలో అమలవుతున్న వర్షాదారిత అభివృద్ధి పథకాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మంగళవారం పరిశీలించి రైతులకు అందిస్తున్న ఆధునిక పరికరాలు రాయతీల వినియోగాన్ని క్షేత్రస్థాయిలో పమీక్షించారు. ఈ సందర్భంగా రైతు కుర్మ కొమురయ్య కూరగాయల పొలాన్ని పరిశీలించి పథకం కింద అందించిన వ్యవసాయ పరికరాల వినియోగాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పథకం ద్వారా రైతులు పొందుతున్న లాభాలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా అధిక దిగుబడులు ,ఆదాయాన్ని పెంచుకోవచ్చని సూచించారు. వర్షాదారిత అభివృద్ధి పథకం కింద మొత్తం 115 మంది లబ్దిదారులకు సుమారు రూ. 32.10 లక్షల విలువైన రాయతీలు, వ్యవసాయ పరికరాలు అందజేసినట్లు తెలిపారు. ఇందులో ప్లాస్టిక్ కేట్లు ,వర్మీబెడ్స్ తేనెటీగల పెంపక బాక్సులు వంటి పరికరాలు ఉన్నాయని తెలిపారు. రైతులు సమగ్ర వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ అధిక లాభాలను సాధించాలని కలెక్టర్ సూచించారు. అలాగే రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేసుకొని సమిష్టిగా పంటల విక్రయం చేయడంతో పాటు విలువ ఆదారిత ఉత్పత్తులను మార్కెటింగ్ చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను సమీకృతంగా వినియోగించుకుంటే రైతులకు మరింత ప్రయోజనం చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి పి సోమశ్వరరావు, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఉషారాణి ,మండల రెవెన్యూ అధికారి పరమేశ్వర్ ,ఉద్యాన అధికారులు మౌనిక అనూష, వ్యవసాయ అధికారి హెచ్‌ఈఓలు ,విట్టల్ స్వామి ఏఈఈ హౌసింగ్ సర్పంచ్ రాణి సురేష్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## టీబీ రహిత జిల్లాయే లక్ష్యం



ప్రజాపక్షం/ సంగారెడ్డి : సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి టీబీ రహిత తెలంగాణ సాధనలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పిలుపు నిచ్చారు. ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డి పల్లి సబ్ సెంటర్ వద్ద మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రావీణ్య జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించడంతో పాటు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 100 రోజుల టీబీ ముక్త్ భారత్ అభియాన్ v2.0 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీబీ వ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారా దీన్ని నిర్మూలించడం సాధ్యమని తెలిపారు. టీబీ ముక్తి భారత్ లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాయని పేర్కొన్నారు. జిల్లాలో మే 15 వరకు 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో టీబీ అధికంగా ఉన్న ప్రాంతాలను ఇప్పటికే గుర్తించి ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో ఇంటింటికి సర్వేలు నిర్వహించి 14 సంవత్సరాలు పైబడిన వారితో పాటు గర్భిణీలు రక్తహీనతతో భాదపడుతున్న మహిళలకు ప్రత్యేకంగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆధునిక సాంకేతికతతో కూడిన మొబైల్ ఎక్స్‌రే యంత్రాల ద్వారా వెంటనే ఫలితాలు అందజేసి అవసరమైన వారికి తక్షణమే చికిత్స ఉచిత మందులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. టీబీ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించాలని నిర్లక్ష్యం చేయకుండా పూర్తి స్థాయి చికిత్స తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు ,ఆరోగ్య సిబ్బంది ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని టీబీ నివారణ పై నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్య కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వసంత్ రావు, జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి డాక్టర్ అరుణ కుమారి , వైద్యసిబ్బంది కళాశాలల విద్యార్థులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు పారంభం

ప్రజాపక్షం/ హత్నూర : హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామ పంచాయతీలో మంగళవారం ఎస్ఆర్ఈజీ ఎస్ పథకం కింద మంజూరైన 14 లక్షలతో నిర్మాణం చేపట్టి సీసీ రోడ్డు పనులను దౌల్తాబాద్ సర్పంచ్ వావిలాల సంగీత నర్సింలు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దౌల్తాబాద్ గ్రామ అభివృద్ధి కోసం ఎల్లవేళల కృషి చేస్తానన్నారు. గ్రామంలో అవసరమైన చోట అండర్ డ్రైనేజ్ వీది దీపాలు సిసి రోడ్ల నిర్మాణాలుచేపడతామన్నారు. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో దౌల్తాబాద్ పట్టణాన్ని అన్ని విదాల అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వావిలాల నర్సింలు దౌల్తాబాద్ ఉప సర్పంచ్ పటేల్ శేఖర్, గౌడ్ వార్డు సభ్యులు మహమ్మద్ గౌస్, యువ నాయకులు తుమ్మలపల్లి కిశోర్ పి.యాదయ్య, కె. శ్రీనివాస పి.రవి, ఈ సాజీ శ్రవణ్ ,శిరీష్, శెట్టిపల్లి , శైలజ, ఖాజా బాయి, బిట్ల మహేష్ మాజీ ఉపసర్పంచ్ రియాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు హకీమ్, వాహిద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వి నాయకుల ముందస్తు అరెస్ట్



ప్రజాపక్షం/నిజాంపేట్: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను విస్మరించినందున మరియు జాబ్ క్యాలండర్ విడుదల చేయనందున బిఆర్ఎస్వీ రాష్ట్రవిభాగం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి తలపెట్టింది. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ వెళుతున్న బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు బజారు రంజిత్ గౌడ్, బిఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు మావురం రాజులను నిజాంపేట పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. హనుమాన్ మాల ధరించిన మావురం. రాజును కనికరం చూపించకుండా ఖాకీలు అరెస్టు చేయడం కాస్తంత ఇబ్బందికి గురిచేసిందని పలువురు ఆధ్యాత్మిక వ్యక్తులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## రాజేశ్వరరెడ్డికి జ్యోతిష్య జ్ఞాన రత్న బిరుదుతో సత్కారం

ప్రజాపక్షం/సిద్దిపేట: సిద్దిపేటకు చెందిన ప్రముఖ జ్యోతిష్యుడు కలకుంట్ల రాజేశ్వర్‌రెడ్డికి మరో అరుదైన పురస్కారం వరించింది. విశ్వజ్యోతి జ్యోతిష విజ్ఞాన సంస్థ హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించిన వైదిక జ్యోతిష సమ్మేళనం ప్రతిభవంతులను గుర్తించి ఉగాది పురస్కారాలను అందించారు. ఈక్రమంలో సిద్దిపేట చెందిన ప్రముఖ జ్యోతిష్యుడు కలకుంట్ల రాజేశ్వర్‌రెడ్డి జ్యోతిష రంగంలో చేసినసేవలను గుర్తించి జ్యోతిష ప్రతిభ ఉగాది పురస్కారంతో పాటు జ్యోతిష్య జ్ఞాన రత్న బిరుదుతో సత్కరించారు. ఈకార్యక్రమంలో సంస్థ సభ్యులు బహుగ్రంద కర్త దైవజ్ఞరత్న పుచ్చ శ్రీనివాస్‌రావు, పరిశోధకులు జ్యోతిష విశారద పాలక శ్రీకాంతశర్మ, బహుగ్రంద సంకలన కర్త ఇంద్రగంటి వెంకటగోపాలకృష్ణశర్మ,కంచి కామకోటి పీఠ ఆస్థాన సిద్దాంతం లక్కావఝుల విజయ సుబ్రమణ్య సిద్దాంతి, ఐకాన్ చైర్మన్ జొన్నల గడ్డ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

## అంగన్ వాడీ కేంద్రాలు ,స్టేడియంలో కొనసాగుతున్న మౌలిక వసతుల పనులను వేగవంతం



ప్రజాపక్షం/సంగారెడ్డి: జిల్లాలోని అంగన్‌వాడి కేంద్రాలు ,ప్రభుత్వ పాఠశాలలు సంగారెడ్డి ,నారాయణఖేడ్ స్టేడియంలలో కొనసాగుతున్న మౌలిక వసతుల పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్ ,ఇంజనీరింగ్, యువజన సంక్షేమ, క్రీడాభివృద్ధి ,విద్యాశాఖ ,శిశు, సంక్షేమ ,విద్యుత్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం ,నారాయణఖేడ్ స్పోర్ట్స్ స్టేడియం రిపేరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సంగారెడ్డి నిర్మాణంలో ఉన్నస్విమ్మింగ్ పూల్ ప్రారంభానికి వెంటనే ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. అంగన్‌వాడి కేంద్రాలకు విద్యుతీకరణ, చిన్నపాటి మరమ్మతులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఈజీఎస్ నిధులతో గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్లు పాఠశాలల కాంపౌండ్ వాల్స్ ,పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటును వేగవంతం చేయాలని తెలిపారు. కేటాయించిన బడ్జెట్‌ను వినియోగించి మార్చి 31 లోగా పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పూర్తయిన పనుల వివరాలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీడబ్ల్యూ లలితా కుమారి సిపిఓ బాలశౌరి స్పోర్ట్స్ అథారిటీ అధికారి అఖిలేష్‌రెడ్డి , అదనపు డిఆర్‌డిఓ బాలరాజ్ డీఈఓ వెంకటేశ్వర్లు సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వర రావును కలిసిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** నియోజకవర్గ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావును ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, నియోజక వర్గంలోని తొర్రూరు, పాలకుర్తి, కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌లు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, లావుడియ మంజుల నాయక్, నల్ల అండాలుతో కలిసి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సత్కరించడం జరిగింది. రైతుల సమస్యలను పరిష్కరించాలని వారు మంత్రిని కోరడం జరిగింది. స్పందించిన మంత్రి రైతులరైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తెలిపారు.

## రఘునాథపల్లి అంగడి వేలం వాయిదా

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** 2026–27 సంవత్సరానికి గాను రఘునాథపల్లి మండల కేంద్రంలో ప్రతి గురువారం నిర్వహించే అంగడి వేలం పాటను మంగళవారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్ భవనంలో స్థానిక సర్పంచ్ బొల్లం ఉమారాణి రాజీవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేయగా డీఎల్‌పీవో వెంకటరెడ్డి పాల్గొనగా ఆయన సమక్షంలో అంగడి వేలం నిర్వహించడం జరిగింది. 20 మంది పాల్గొన్న బహిరంగ వేలం పాటలో గత సంవత్సరం ఆఫ్‌సెట్ ప్రైస్ కన్నా తక్కువ కోట్ కావడంతో అంగడి వేలాన్ని డీఎల్పీవో వెంకట్ రెడ్డి తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగింది. తదుపరి వేలం పాటను బుధవారం (నేడు) ఉదయం 10 గంటలకు కమ్యూనిటీ హాల్ భవనంలో నిర్వహిస్తున్నట్లు గ్రామ పంచాయితి సెక్రటరీ బాలకిషన్ తెలిపారు. ఈ వేలం పాటలో ఎంపీవో వెంకటేశ్వర్లు, అజ్మత్, గ్రామ పంచాయితి సిబ్బంది పాల్గొన్నారు.

## మరుగుదొడ్లను నిర్మించాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల కేంద్రంలోని ప్రజలకు ముఖ్యంగా మహిళలకు అత్యవసరమైన మరుగుదొడ్ల సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామ ఉప సర్పంచ్ బైరు రజిత అన్నారు. బచ్చన్నపేట గ్రామ పంచాయితి వేలం కార్యక్రమాన్ని బహిష్కరించిన అనంతరం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తైబజారులో మరుగుదొడ్లు ఏర్పాటు చేసిన తరువాతనే వేలం నిర్వహించాలని డిమాండ్ చేశారు. మహిళల సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తావిటి భవాని, ఉమారాణి, మాధవి, చంద్రమ్మ, రాజు, మల్లేశం, నవ్య, భాస్కర్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సెల్‌పోన్లు అందజేత

**ప్రజాపక్షం/జనగామ :** పలు సందర్భాల్లో తమ మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులకు జనగామ పోలీసులు వాటిని దొరకబట్టి అందజేశారు. సిఈఐఆర్ పోర్టర్‌ను వినియోగించి దొరికిన పోన్లను పలువురికి అందజేశారు. ఈ సందర్భంగా డిసిపి రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ ప్రజలు తమ మొబైల్ పోన్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. సెల్‌పోన్ దొంగిలించబడగానే సిఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని ఈ పోర్టల్ ద్వారా దేశ వ్యాప్తంగా మొబైల్ ఫోన్లను ట్రాక్ చేయడం సులభతరం అవుతుందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సేవల్ని మరింత వేగంగా సమర్థవంతంగా అందించేందుకు పోలీస్‌లు కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి పండరీ చేతన్, ఎసిపిలు భీమ్‌శర్మ, సిఐ సత్యనారాయణరెడ్డి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాకాల వాగు నీటి విడుదలతో గూడూరు మండలంలో సాగుకు ఊతం

**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరు మండల రైతులకు శుభవార్తగా పాఖాల వాగులో నీటి విడుదల చేపట్టడం జరిగింది.నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ చర్యతో మండలంలోని పలు గ్రామాల్లో సాగునీటి సమస్యకు తాత్కాలిక ఉపశమనం లభించింది.ఈ నిర్ణయానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మద్దతు ఇవ్వడం విశేషం. పోనుగోడు రాములుతండా బొల్లెపల్లి గూడూరు నాయకపల్లి తీగలవేణి దామరవంచ అప్పరాజుపల్లి కొల్లాపురం తదితర గ్రామాలకు చెందిన రైతులు ఈ నీటి విడుదలతో పంటల సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ సమయంలో నీరు అందడం వల్ల వరి మరియు ఇతర పంటల సాగు మెరుగుపడుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.మాధవరెడ్డి మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పాఖాల ఆయకట్టు బానోత్ మమత బాస్కర్ ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నాయీబ్రహ్మణులందరూ సంఘటితం కావాలి

**ప్రజాపక్షం/ములుగు:** నాయిబ్రహ్మణులు అందరూ సంఘటిత కావాలని తెలంగాణ రాష్ట్ర నాయి బ్రహ్మణ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు జంపాల రవీందర్ అన్నారు. మంగళవారం సంఘం ములుగు మండల మహాసభ చెన్న సాంబయ్య అధ్యక్షతన ములుగు జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ నాయి బ్రహ్మణ సంఘం జిల్లా జిల్లా గౌరవ అధ్యక్షులు జంపాల రవీందర్ మాట్లాడుతూ నాయి బ్రహ్మణులు అందరూ సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవాలని, అదేకాకుండా ప్రతీ మండల కేంద్రంలో కూడా సాధించుకోవడానికి మండల కమిటీలను నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే దేవాలయాలు, జాతరలలో వృత్తిపై హక్కులు సాధించుకోవాలని, క్షౌర వృత్తిపై కార్పొరేట్ దాడిని ఎదుర్కొనేందుక సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల నూతన కమిటీని గ్రామ కమిటీల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వేల్పుకొండ శరబందం, ఉపాధ్యక్షులుగా ముత్యాల రాజు, ప్రధాన కార్యదర్శిగా ముత్యాల విష్ణు, కోశాధికారిగా చెన్న సాంబయ్య, సహాయ కార్యదర్శిగా తంగళ్ళపెల్లి నరేందర్‌లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు, అబ్బాపూర్, చిక్కుల స్వామి,



జాకారం చెన్న సాంబయ్య, రామస్వామి, ములుగు, శరబందం, ముత్యాల రాజు, ముఖేష్, బండారుపల్లి, మురహరి రామకృష్ణ, చిన్న గుంటూరుపల్లె, శ్రీనివాస్, దేవగిరిపట్నం రఘుపతి, కాశిందేవిపేట ముత్యాల రవి, సర్వాపూర్ ముత్యాల విష్ణు, రాయినిగూడెం రాజు, జంగాలపల్లి రమేష్, ఇంచర్ల నరేందర్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బాల బాలల భద్రత మన అందరి బాధ్యత

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మంగళవారం నాడు జిల్లా పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఇంచార్జ్ ఎంపీడీవో మమత అధ్యక్షతగా ఎంపీడీవో కార్యాలయం మండల చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి కమిటీ సభ్యులందరూ హాజరై పిల్లల సమస్యలపై విస్తతంగా చర్చించారు అనంతరం ఇన్‌చార్జ్ ఎంపీడీవో మమత మాట్లాడుతూ పిల్లలకు సంబంధించిన అన్ని సమస్యల పరిష్కారం కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు గ్రామ స్థాయిలో బలోపేతం చేస్తే సమస్యలు చాలా వరకు తగ్గుతాయని తెలిపారు అందు కోసం ప్రతి నెల విసిపిసి సమావేశాలను నిర్వహించాలని పిల్లలకు ఏ సమస్య వచ్చినా వెంటనే పై అధికారులకు తెలియజేయాలని సూచించారు అలాగే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ 112 నంబర్లకు ఫోన్ చేస్తే పిల్లల సమస్యల పరిష్కారమవుతాయని ఫోన్ చేసిన వారి వివ



రాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు ఈ సందర్భంగా చైల్డ్ మ్యారేజ్ చైల్డ్ లేబర్ బడి మానేసిన పిల్లల వంటి సమస్యలపై చర్చించి ప్రతి పిల్లవాడు పాఠశాలలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు గోవిందరావుపేట మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో ఇప్పటికే 10 గ్రామ పంచాయతీలలో విసిపిసి సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఎస్ ఐ నాగరాజు ఎం ఈ ఓ దివాకర సూపర్వైజర్లు డి సి పి యు నుండి జ్యోతి చైల్డ్ హెల్పర్ సూపర్వైజర్ విక్రమ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ సూపర్వైజర్ ప్రథమ ఎన్జీవో నుండి అనిల్ కిషోర్ బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** ప్రజలకు మెరుగైన వైద్యం అందించి జీవనప్రమాణాలు పెంపొందించేదుకు కృత నిశ్చయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గోవిందరావుపేటలో జరుగుతున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లోని భాగంగా స్పెషలిస్ట్ డాక్టర్ల వైద్య శిబిరాన్ని సందర్శించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలు స్పెషలిస్ట్ డాక్టర్ల వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని ఈ క్యాంపు లలో గర్భిణీ స్త్రీలు శిశువులు కిశోర బాలికలు వృద్ధుల ఎక్కువ సంఖ్యలో వచ్చి వైద్య సేవల పొందాలని పిలుపునిచ్చారు వైద్య సేవల కొరకై వచ్చిన రోగులను వారికి అందుతున్న వైద్య సేవల తీరును అడిగి తెలుసుకున్నారు అక్కడి రోగులు అందుతున్న వైద్య సేవ పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ ఆయుష్ వైద్య సేవలు కూడా కావాలని కలెక్టర్ ను కోరారు కేంద్రంలోని ల్యాబ్ టెక్నీ



షియన్ గదిని పరిశీలించి ప్రతి రోజు రోగులకు ఎటు వంటి రక్త పరీక్షలు చేస్తున్నారని ల్యాబ్ టెక్నీషియన్ ను మందుల గదిని పరిశీలించి అన్ని రకాల మందులను సమకూర్చుకోవాలని ఫార్మాసిస్టుకు సూచించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ఓపి సేవల రోగుల సంఖ్యను పెంచాలని సిబ్బందిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ విక్రమ్ డాక్టర్ అనూష పి హెచ్ ఎన్ లక్ష్మి శ్యామల జంపయ్య నీరజ శివాని ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన సేవలందిస్తున్న పార్టీ కాంగ్రెస్

**ప్రజాపక్షం/నెక్కొండ:** బొల్లికొండ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పేద ప్రజలకు ఆపద సమయంలో అండగా నిలవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అనేక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లికొండ మాజీ సర్పంచ్ బానోతు శ్రీధర్ నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బానోతు చంద్రునాయక్, ఉపాధ్యక్షులు దప్పు వెంకన్న, వార్డు మెంబర్ బానోత్ సురేష్, పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యం

**ప్రజాపక్షం/కమలాపూర్:** క్షయ వ్యాధి మందులు వాడితే పూర్తిగా నయం చేయవచ్చునని వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా అందరం సమిష్టి కృషితో పని చేయాలని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగరాజు అన్నారు. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకోని కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని వైద్య బృందం నిర్వహించారు. మనం క్షయను అంతం చేయగలము అనే నినాదంతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా తిరుగుతూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ...ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా పరీక్షలు, మందులు, నిక్షయ్ పోషణ్ యోజన ద్వారా రోగులకు పౌష్టికాహారం కోసం ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు వివరించారు. రెండు వారాలకు మించి దగ్గు ఉంటే వెంటనే పరీక్ష చేయించుకోవాలని సూచించారు. క్షయ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదని, వారిని ఆదరించాలని కోరారు. రోగుల సంరక్షణ స్టాఫ్ నర్సులు ప్రమీల, సుమేరా, సరిత



మందులు వాడే విధానం పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాధవి, డాక్టర్ మానసలతో పాటు హెచ్ ఈఓ రవీందర్, హెల్త్ సూపర్‌వైజర్లు వెంకటరమణా రెడ్డి, అమృత, స్టాఫ్ నర్సులు ప్రమీల, సుమేరా, సరిత, టిబి నోడల్ పర్సన్ ప్రభాకర్, హెల్త్ అసిస్టెంట్లు గోవర్ధన్, బాబు, రాము, రవీందర్, ఆశా కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గమ్మ జాతరలో పెద్ది స్వప్న

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండల వాగ్యనాయక్ గ్రామ పంచాయతీలో ఘనంగా నిర్వహించిన దుర్గమ్మ 8వ వార్షికోత్సవ వేడుకలలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న రెడ్డి పాల్గొన్నారు. గ్రామ ప్రజలతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో మరింత సేవ చేసేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటివిలాంటి లోపం లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ సంగని సూరయ్య, సరోజ హరికిషన్ నాయక్, సారంగపాణి, రాజు, అనిల్, వార్డు సభ్యులు లావుడ్యా సేవాలాల్, మంగీలాల్, హీరాలాల్, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.